SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 272

విజయవాడ, బుధవారం 5-1-1966 THE ANDHRA PATRIKA MORNING * * * 6 పుటలు : 10 పైసలు

కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ వారి
* జనరంజక మిశ్రమ కాలేజ్ పౌడర్ *
కవిరాజ్ ఎస్. ఎస్. సేన్ & సంస్థ
ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19

సోవియెట్ ప్రధాని ఆధ్వర్యాన శాస్త్రి అయూబ్ లు చర్చలు ప్రారంభం

తాష్కెంట్ సమావేశ ధోరణి నిర్ణయానికై ముందుగ 10 నిముల సేపున నాయకుల ప్రాథమిక సమాలోచన



భారత్, పాక్ వివాదంతేలి శాంతి ఏర్పడాలని రష్యన్ ప్రజల ఆకాంక్ష: కోసిగిన్ వివరణ

తాష్కెంట్, జనవరి 4 :

భారత ఉపఖండంలో సుస్థిర శాంతిసాధనకై ప్రయత్నించేందుకు భారత్ - పాక్ అధినాయక సమావేశం నేటి మధ్యాహ్నం ఇక్కడ సోవియెట్ ప్రధాని శ్రీ - అలెక్సీ కోసిగిన్ అధ్యక్షతన ప్రారంభమైంది.

ఇంతకుముందు అంటే అధినాయకసభ ప్రారంభం కావడానికి ఇక అయిదు గంటలు వుండనిగా, సోవియెట్ భారత్ పాకిస్తాన్ నాయకులు కోసిగిన్ సమక్షంలో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు.

స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11—రగంటలకు ఈ ఇష్టాగోష్ఠి సమావేశం ప్రారంభమైనది.

భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నివాసంలోవున్న తమ నివాసభవనం దగ్గర నీరెండలో అయిదు నిముషాలసేపు నడిచిన అనంతరం, సమావేశం ఏర్పాటయిన భవనం దగ్గరకు చేరుకొన్నారు. అధ్యక్షప్రధాని శ్రీ కోసిగిన్ అప్పటికే అక్కడకు వచ్చివున్నారు. ఆ తర్వాత రెండునిముషాలకు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వచ్చారు.

పిదప ఆ యా దేశాల నాయకులు తమ సలహాదారులు వెంటరాగా మెట్లు ఎక్కి భవనం రెండవ అంతస్తుకు చేరుకొని, అక్కడ సుందరమైనబల్కనీలో ఏర్పాటైవున్న తమ ఆసనాలను అలంకరించారు.

ప్రధాని శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌లు రష్యాప్రధాని శ్రీ కోసిగిన్ సమక్షంలో కరచాలనం చేసుకొన్నారని భారతీయవర్గాల వారు తెలియజేశారు.

శ్రీ శాస్త్రి, శ్రీ అయూబ్‌ఖాన్‌లు టీ త్రాగుతూ మొత్తం 40 నిముషాలసేపు ముచ్చటించుకొన్నారు. వీరి సమావేశం సుహృద్భావపూర్వకంగాను, మైత్రిపూర్వకంగాను జరిగింది.

ఇది ప్రాథమికమైనది మాత్రమేనని భారతీయ ప్రతినిధి అన్నారు.

అధినాయకసభ ప్రారంభానికి ముందు నుంచి వాతావరణం వెచ్చకొని వున్నదని శాంతి యుతంగా కలసి మెలసి జీవించడానికి అనువైన మార్గాలను అన్వేషించడానికి తాము తాష్కెంట్ వచ్చామని ఉభయ దేశాల నాయకులు పేర్కొన్నారని ఆయన వివరించారు.

ఇష్టాగోష్ఠి సమావేశానంతరం, అదే భవనంలో సోవియట్ ప్రధాని ఏర్పాటు చేసిన విందుకు రెండుదేశాలనాయకులు హాజరైనారు.

రవుండ్ టేబుల్ ముందు ప్రధాని శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ల మధ్య పాకిస్తాన్ అధికారి ఒకరు కూర్చున్నారు: శ్రీ కోసిగిన్ ప్రక్కన సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో, రక్షణమంత్రి మార్షల్ మలినోవ్‌స్కీలు వున్నారు.

దీనిని ఇష్టాగోష్ఠి సమావేశంగా పేర్కొంటున్నారు. అధినాయకసభ తీరును నిర్ణయించడంలో ఈ సమావేశానికి అత్యధిక ప్రాధాన్యం కలదని భావిస్తున్నారు. ఈ ఇష్టాగోష్ఠి సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సోవియట్ ప్రధాని శ్రీ కోసిగిన్ చొరవ తీసుకొన్నారని తెలిసింది.

భారత్—పాకిస్తాన్‌ల మధ్య సాయుధ సంఘర్షణ సంభవించిన తర్వాత ఆ రెండు దేశాల అధినేతలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. యూ-మియన్ లనే భవనంలో ఇష్టాగోష్ఠి సభ జరిగింది. ఈ భవనానికి "తుష్కంత భవనం" అని కూడా పేరుపెట్టారు.

సోవియట్ యూనియన్ అధ్యక్షుడు భారత్—పాకిస్తాన్ నాయకులు ఇక్కడ మొట్టమొదటిసారిగా కలుసుకొనడంలో చరిత్రలో ఈ భవనానికి స్థానం లభించినట్లయింది.

తాష్కెంట్ సమావేశం విజయవంతం కాగలదని సోవియట్ ప్రజలు ఆశిస్తున్నారని విషయాన్ని శ్రీ కోసిగిన్ నిన్న భారత్—పాకిస్తాన్ నాయకులకు చెప్పినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలియవచ్చింది.

రెండు దేశాల నాయకుల సమావేశమైనందుకు సోవియట్ యూనియన్ అయినందుకు తమ ప్రజలు ఎంతగానో గర్విస్తున్నారని కూడా శ్రీ కోసిగిన్ అన్నట్లు తెలుస్తోంది.

సోవియెట్ పత్రికల అభిప్రాయాలు

సోవియట్ పత్రికలలో నేడు ప్రచురితమైన వ్యాసాలద్వారా, తాష్కెంట్ సమావేశం విజయవంతమవాలనే రష్యా వైఖరి మొదటిసారిగా తెలియవచ్చింది.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక ప్రావ్దా ఇలా పేర్కొన్నది—"భారత్—పాకిస్తాన్ నాయకుల మధ్య సమావేశం జరగడం శుభసూచకం. భారత్—పాకిస్తాన్ సంబంధాలు పరిష్కారానికి ఈ సమావేశం ఏర్పాటు ద్వారా అవకాశమైనంతమేరకు కృషి చేయవలసి వస్తుంది. రెండు దేశాల నాయకుల సమావేశానికి రాజనీతిజ్ఞతకు ఈ సమావేశాన్ని ఒక తార్కాణంగా పేర్కొనవచ్చునని ప్రజలు ప్రజల అనుకుంటున్నారు."

"సోవియట్ ప్రజలు, నాలుగుకోట్లకు పైగా ఇతరదేశాల ప్రజలు, ఈ చర్చలు ఫలప్రదం కావాలని కోరుతున్నారు."

చర్చల సమయంలో ఉత్పన్నం కాగల అభ్యంతరాలను గురించి కొందరు పాశ్చాత్య పరిశీలకులు చేస్తున్న పూహాగానాలను గురించి ప్రావ్దా ప్రస్తావిస్తూ, కొన్ని అభ్యంతరాలు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి, కనుక గానే పూహాగానాలు చేయడం ఎందుకు ప్రశ్నించింది.

చర్చలలో పాల్గొంటున్నవారు మీదుగా తాలో నమ్మకం నుంచి ప్రజలు పేర్కొన్నది.

"భారత్—పాకిస్తాన్ ప్రజలు శత్రుత్వ [illegible] అభ్యంతరాలు [illegible] అభ్యంతరాలు ఉన్నట్లయితే, అవి [illegible] ప్రకటనలు [illegible]."

చర్చలు సఫలమైనట్లయితే [illegible] భారత్, పాకిస్తాన్‌లు [illegible] అభివృద్ధి [illegible]

(మిగతా 5 వ పేజీలో)

బలప్రయోగ నిరాకరణపై సమిష్టి ఒప్పందం

అయూబ్‌కు శాస్త్రి సూచన: తాష్కెంట్‌లో భారత్ - పాక్ అధినాయక సభ ప్రారంభం

తాష్కెంట్, జనవరి 4:

భారత ఉపఖండంలో బలప్రయోగాన్ని సమిష్టిగా నిరసించేందుకు భారతదేశంతో ఒక అంగీకారానికి రావలసిందిగా పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి నేడు విజ్ఞప్తి చేశారు.

సోవియట్ మధ్యవర్తిత్వం నిర్వహిస్తున్న తాష్కెంట్‌లో తనకు, అయూబ్‌ఖాన్‌కు మధ్య ఏర్పాటైన చరిత్రాత్మకమైన అధినాయక సభ ప్రారంభంలో శ్రీ శాస్త్రి పై సూచన చేశారు.

"ప్రపంచ సంక్షుభిత పరిస్థితులు సమస్యలను పరిష్కరించుకోగల శక్తి మనకు కలదని మన చర్చల ద్వారా నిరూపించుకుందాం' అని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత్—పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తంగా ఉన్న సంబంధాలను మామూలు స్థితికిగాని వచ్చేందుకు ఉద్దేశించిన చర్చలను శాస్త్రి, అయూబ్‌లు ప్రారంభించే ముందు సోవియట్ ప్రధాని కోసిగిన్ ఈ ఉభయ దేశాల నాయకులకు హృదయపూర్వకంగా స్వాగతం చెప్పారు.

మన సమస్యలు పరిష్కారం కనిపించకపోతే మనం ఎదుర్కొనే పరిణామాలు ఊహించలేనంత తీవ్రంగా ఉంటాయని నాయకులకు శ్రీ కోసిగిన్ విజ్ఞప్తి చేశారు.

ఈ చరిత్రాత్మకమైన లక్ష్యసాధనకు సమైక్య కృషి సాగించవలసిందిగా అయూబ్ విజ్ఞప్తి చేస్తూ, రష్యా తన సమర్థనను అందించేయగలదని, పరుకుండి వినియోగించగలదని హామీ ఇచ్చారు.

—:o—

శ్రీనగర్, జనవరి 4 : కాశ్మీర్ నుంచి పాకిస్తాన్ సేనలను కేంద్రీకరిస్తున్నట్లు ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ప్రకటించారు.

నెల్లూరు జిల్లా గ్రామంలో హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: నెల్లూరుజిల్లా నైకుంటపురం గ్రామంలో వెంకటరామిరెడ్డి అనే వ్యక్తిపై, ఎనిమిదిమంది ఆయుధాలతో దాడి జరుగగా గొడ్డలి దెబ్బలు తగిలి గాయాలు మూలంగా అతడు గమనవారంమరణించినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

ఈ సందర్భంలో ఒకరిని అరెస్టు చేసినట్లు జరిగింది. మిగతా నిందితులు పరారైనారు.

ముద్దాయిలందరూ గంగపాలెం గ్రామానికి చెందినవారనీ, పచ్చిక భూమి పైగొడవలు మేపుకొనటం పైన వచ్చిన తగాదా దరిమిలా వారు గొడ్డళ్ళు కర్రలు చేతబట్టుకొని, గత శుక్రవారంనాడు వెంకటరామిరెడ్డిపై పొలంలో దాడి జరిపారని, తెలియవచ్చింది. వెంకటరామిరెడ్డి శనివారం నాడు రాత్రి పొదిలి ఆస్పత్రిలో మరణించాడు.

పాకిస్తాన్‌చే యుద్ధ విరమణ అతిక్రమణ

మండలికి భారత్ జాబితా

సమితి కార్యాలయం, జనవరి 4 : భారత దేశం, నేడు పాకిస్తాన్ కిందటి నెల 19, 22 తేదీల మధ్య జరిపిన 56 యుద్ధ విరమణ అతిక్రమణల జాబితాను భద్రతా సమితికి అందచేసింది.

ధరలను బట్టి కరువు భత్యం చెల్లింపు

సూత్రప్రాయంగా కేంద్రం సమ్మతి: కేంద్ర కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య వెల్లడి

విజయవాడ, జనవరి 4 :

కార్మిక వర్గాలకు చెల్లించే కరువు భత్యానికి, వినియోగదారులుగా వారు మార్కెట్‌లో చెల్లించే ధరలకు సంబంధం వుండాలని పెక్కు కార్మిక సంస్థలు కోరుతున్నవని, ఈ సూత్రాన్ని సిద్ధాంతరీత్యా ఆమోదించిందని కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యగారు నేడిచ్చిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

అయితే ఒకేవిధమైన విధానం ఏర్పాటు చేయటానికి కొన్ని చిక్కులు ఎదుర్కొంటున్నాయని, భిన్న భిన్న ప్రాంతాలలో భిన్నభిన్నాలుగా జీవన ప్రమాణాలు అంచనా వేశారని, అహమ్మదాబాదు, బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, హైదరాబాద్ మొదలగు పట్టణాలలో యీ అంచనాలు తయారుచేసి పరిపుచ్చటం తేడాలు 60 నుంచి 100 శాతంవరకుకూడ కనిపిస్తున్నాయి అన్నారు. అందువల్ల యీ వ్యవహారం తగా పరిశీలించటానికి ఒక ప్రమాణాలపరిమాన్ని నియమించామని తెలియజేశారు.

శ్రీ సంజీవయ్య నేడు ఇక్కడికి వచ్చారు. ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులను కల్పుకుని కార్మికులకు సంబంధించిన వివిధ విషయాలు చర్చించారు.

బోనస్‌చట్టం గురించి ప్రస్తావించి, కార్మికులకు దీనిమూలంగా అదనపు సౌకర్యం కల్పించిందన్నారు. పరిశ్రమదారులకు లాభం వచ్చినా, నష్టం వచ్చినా దానితో నిమిత్తం లేకుండా ఆదాయంలో 4 శాతం లేక 40 రూపాయలు యింటికి ఏది ఎక్కువైతే అది అమలుచేయటం జరిగిందన్నారు.

కేవలం జీతమేకాక యిప్పుడు కరువుభత్యం కూడ కలిపి, లెక్కలోకి తీసికోటం జరుగుతుంది అన్నారు. అలుతేయిదిమాకు యిష్టంగా లేకుండా వుంటటం అనేక కారణాలవల్ల సాధ్యంకాదు అన్నారు.

ఇంతకాలంగా కార్మికవర్గంలో ఎన్నో కుటుంబాలకు సరైన జీతగతి 'కంట్రాక్టు

(మిగతా 5 వ పేజీలో)



కేంద్ర కార్మిక శాఖమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఈ ఉదయం (4 వ తేదీ) విజయవాడ విచ్చేసినప్పుడు రైల్వేస్టేషన్‌లో పురప్రముఖులు వారికి ఘన స్వాగతం ఇచ్చారు. శ్రీ సంజీవయ్యకు స్వాగతమిస్తున్నదానికి వచ్చిన వారిలో శ్రీరామమూర్తి అంకినీడు, మల్లెల శ్రీరామమూర్తి, కౌన్సిలర్ శ్రీ ఖుర్షీద్, కె. ఎల్. ఎన్. ప్రసాద్, పట్టాభి, పట్టాభిరామ్, దాసరి వెంకటరత్నం, నన్నపనేని వెంకటరావ్ ప్రభృతులను ఈ చిత్రంలో చూడవచ్చు.

రఘురామయ్య

విజయవాడ, జనవరి 4 : కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్యగారు హైదరాబాదు నుంచి కారులో నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. స్థానిక ప్రముఖులు ఆయనకు స్వాగతమిచ్చారు.

ఎరువుల కొనుగోలుకై రు 23 కోట్లు అప్పు

భారత్‌కు అమెరికా సహాయం: ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 4 :

రాష్ట్రాలకు ఎరువుల కొనుగోలు నిమిత్తం అమెరికానుంచి రు 23.8 కోట్లు (5 కోట్ల డాలర్లు) ఋణం అందించేందుకు ఒప్పందంపై భారత్, అమెరికా దేశాలు నేడు శుక్రవారం సంతకాలు చేశాయి.

వ్యవసాయ రంగంలో అభివృద్ధి ప్రత్యేక పెంచేందుకు అవసరాలంగా కరవైన ఎరువులను తిరుగులేనిదానికి ఈ ఎరువులు భారత దేశానికి [illegible] లభ్యమయ్యే [illegible] ఇవ్వబడతాయి.

(మిగతా 3 వ పేజీలో)

మా చందాదార్లకు ముఖ్య గమనిక

ఆంధ్రపత్రికకు 1—1—1966 నుండియు, ఆంధ్ర సచిత్ర వారపత్రికకు 14—1—1966 నుండియు కొత్తరేట్లు కనుగుణంగా చందా మొత్తాలు సవరించ బడినవి కనుక వారికి పంపేపత్రిక [దినపత్రిక సచిత్రవారపత్రిక] లేకపోవటమున్న కొత్తగనున్న లేదని గమనించి చందా పైకమును కొత్తరేట్లప్రకారం పంపి, ఎప్పటివలె మా అభిమానులు మాతో సహకరించగలరని ఆశిస్తున్నాము. ఉత్తరములు వ్రాయునప్పుడు, చందా కొరకు పంపుచున్నట్లు చందా సంబరుసు తప్పక తెలుపగోరెదము.

మేనేజరు
ఆంధ్రపత్రిక

శెబాష్, వర్తకులారా !

మీరు మా సిగరెట్లను నిల్వ చేసి అమ్ముతారు. వాటి ప్రచారానికి దోహదం చేస్తారు. కొనుగోలుదారు, ఉత్పత్తిదారునికి మధ్య మీరు వారధి వంటివారు. మనదేశంలో సిగరెట్ మార్కెట్టులో విదేశ సుత్తవ్యాపారులు కోట కట్టుకొని కూచొనడం మూలంగా, స్వదేశీ సిగరెట్ పరిశ్రమతో సహకరించడంలో మీరు కొన్ని కష్టాలను ఎదుర్కొనవలసి రావచ్చు. అయితే యీ కష్టాలు మిమ్ము నిరుత్సాహపరచకపోగా మిమ్ము మరింత ఉత్సాహవంతులను చేస్తాయి. స్వదేశీ మనస్తత్వముగల వ్యాపారులుగా ఎన్ని ఆటంకాలూ, ఆకర్షణలూ వున్నా, స్వదేశీ పరిశ్రమకు అండగా నిలుస్తారు. మీ చిత్త స్థైర్యము, అభిమానము, మీ కృషి, మీ విజయాలు — యివన్నీ ఈ స్వదేశీ పరిశ్రమకు పునాదులవంటివి.

ఈ పరిశ్రమను ఫలించి, ఉజ్వల భావి దిశగా పురోగమించడానికి మీ సహకారమే దాటవేస్తుంది.

స్వదేశీ సిగరెట్లనే అమ్మండి !
విదేశ మారకం
పొదుపు చేయండి !



గోల్డెన్ టుబాకో కంపెనీ ప్రయివేట్ లి., బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

GT-62 TEL Greens' Advtg.

సామాన్లు తక్కువ ధరలకు
ఇనుపగేటు (4½' x 4½'), ఉషా కుట్టుమిషన్, టెలిటాక్, దూప్లికేటింగ్ మెషిన్స్, గ్రామఫోన్స్, టైపురైటర్స్, సైకిళ్ళు ఎన్నో వస్తువులు ఈ ఆదివారం 9—1—66 ఉ. 10.30 గం. నుండి శ్రీ వేంకటేశ్వర బైసైకిల్ కంపెనీ విజయవాడ-3 లో వేలం చేయబడును.

EDUCATIONAL

'Account Test for: Executive Officers: Subordinate officers parts: I, II, P. W. D. Deputy Inspectors & Headmasters tests. Zilla Parishad Employees AccountTest. PostalTuition Offered. Prospectus Free. Apply:- Account Test Institute, Egmore, Madras - 8.

వ్యాపారము

మీ తీరిక సమయములో హా స్రభ్యతగింపిన నేషనల్ లాట్ పరీక్ష ట్రాన్సిస్టరును అర్హులను బుకిచేసి వెంకు రు. 500/— సంపాదించండి. ట్రాన్సిస్టర్ వెల రు. 167/— Varmaco(Agencies)AjmeriGate, Delhi-6. కు వివరములకై వ్రాయండి.

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, పవిత్ర వారపత్రిక భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకువ్యాన్ వెండర్లు కావలెను

ఊరు: జిల్లా:
చెరుకుపల్లి — గుంటూరు

మేనేజరు, ఆంధ్రపత్రిక

కాకినాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన వస్తువులను ఈ ఆఫీసుకు సరఫరా చేయుటకుగాను సీలువేయబడిన టెండర్లు మునిసిపల్ సెక్రటరి అండ్ స్పెషల్ ఆఫీసరు లేక వారి ప్రతినిధికి 10—1—66 తేది సాయంత్రము 4—00 గంటల వరకు అందుకొనబడి, అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును. టెండరు డిపాజిట్టును 9—1—66 సాయంత్రము 4—00 గంటలలోగా కాకినాడ మునిసిపల్ ఖజానాలో చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లు 9—1—66 తేది సాయంత్రము 5 గంటలవరకు మునిసిపల్ చలానాను దాఖలు పర్చి మునిసిపల్ ఇంజినీర్ వారినుండి పొందవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిరోజులలో ఆఫీసు వేళలలో మునిసిపల్ ఇంజినీర్ వారినుండి పొందవచ్చును.

1. సరఫరా చేయవలసినది : కాపర్ పల్వేట్
అంచనా మొత్తము : రు. 2500—
డిపాజిట్టు : రు. 125—
టెండరుడాకుమెంట్లఖరీదు రు.1-02.

(సం.) మీర్జా అన్వర్ బేగ్
సెక్రటరీ అండ్ స్పెషల్ ఆఫీసర్.

ఇన్ డస్ కో
హారిజాంటల్ క్రూడాయిల్ ఇంజన్లను వాడి
అధికోత్పత్తిని వృద్ధిచేసుకోండి
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారిచే
అమోదింపబడినది.



6.7 B.H.P. 600 R.P.M.
సంప్రదించండి :
ది నేషనల్ అగ్రికల్చరల్ & డీసెల్ ఇండస్ట్రీస్
పోస్టు బాక్సు నెం. 1939
2. ఎత్తైనాలుచెట్టిపేటి, మద్రాసు—1
—SWASTiK

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు : స్టీల్ స్ట్రీట్ హౌస్, 4వ అంతస్తు, దిన్‌షాచాచా రోడ్, బాంబే—1
స్టీమర్స్/మద్రాస్
S. S. "మహమ్మది"
పై నౌక ప్రయాణికులతో సింగపూరు, పోర్టు స్వీటన్‌హాం మరియు పినాంగులు నుండి మద్రాసునకు సరాసరి నాగపట్నంలో దిగే ప్రయాణికులలోనూ 4—1—1966 తేది చేరుకొనబోవుచున్నది. నౌక లేవు చేరగానే ప్రయాణికులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణికులు నార్తుక్వేలో ఉ. 7 గంటలకు దింపబడుదురు.
ఏజెంట్లు:
కే. పి. వి. షేక్ మహమ్మద్ లవుఫర్ & కం., 41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
పోస్ట్:22761 తంతి: 'SHIPINDIA'
—:o:—
పండరకాల, నాగపట్నము.
పోస్ట్ : 72 తంతి : "SHIPINDIA"

"మంత్రిపర్గంలోని సహచరులు సహాయ నిరాకరణ జేశారు"

ప్రధానికి వ్రాసిన లేఖలో టి. టి. కె. ఆరోపణ :

ఉత్తర ప్రత్యుత్తరాల పూర్తి పాఠం

న్యూఢిల్లీ, జనవరి 3—ప్రధాని శ్రీ శాస్త్రికి తమకు పంపిన ఉత్తర ప్రత్యుత్తరాల పూర్తి పాఠాలను నేడు కృష్ణమాచారి పత్రికా ప్రతినిధులకు విడుదల చేస్తూ మంత్రివర్గంలో తమసహచర మంత్రులు తమతో సహకరించ లేదని ఆరోపించారు.

డిసెంబరు 14 వ తేదీన శ్రీ కృష్ణమాచారి ప్రధానికి వ్రాసిన లేఖ :

ప్రియమైన లాల్ బహాదూర్‌జీ, డిసెంబరు 10 వ తేదీన నేను మీకు వ్రాసిన లేఖకు త్వరగానే సమాధానం వ్రాయించినందుకు కృతజ్ఞుడిని. నేను వ్రాసిన లేఖలో శ్రీ నందా పార్లమెంటులో చేసిన ప్రకటనపై పత్రికలలో వచ్చిన వార్తలను మీదృష్టికి తీసుకువచ్చాను. తమ సమాధానాలలో శ్రీ నందా, పార్టీల సాధారణ నిధులూనూ ప్రస్తావించారని, అటువంటి ప్రశ్నలను వారు అడిగారు సమాధానాలన్నా అభ్యంతరం చెప్పనట్లుంది మీకేలేదు అనవచ్చు. ఇది ఖచ్చితంగా బస్సే. ప్రశ్నలు అడిగిన తీరూ, వాటికి సమాధానాలు చెప్పిన పద్ధతిని బట్టి సాధారణ పద్ధతులే అనుసరించ బడుతున్నవనే అభిప్రాయం కలుకలుగుతుంది. అందుచేత హిందూస్థాన్ టైమ్స్‌వంటి పత్రికలు పార్లమెంటులో చెప్పిన దానిని కొంత సవరించి ఈ అర్థం వచ్చేటట్లుగా వార్త ప్రచురించుటలో ఆశ్చర్యం లేదు. 1965 డిసెంబరు 11 వ తేదీన హిందూస్థాన్ టైమ్స్ పత్రికలో ప్రచురించిన వార్తను కత్తిరించి ఈ లేఖలో జతచేసి పంపుతున్నాను. ఏది ఎట్లా వున్నా ఈ పరిస్థితి నాకు చికాకు కలిగించే లాగా తయారయింది. బహుశా మీకూ అలాగే వుండవచ్చు.

కనీసే మారుకం పరిస్థితి అతి గడ్డుస్థితిలో వున్నది. ఆహారానికి సహాయం నిలిపివేయడం చేత ఇది ఇంకా క్లిష్టమైపోయింది. దేశంలో ఆర్థిక స్థితి గూడ మీకు సరుగ్గా లేదు. కొన్ని రాష్ట్రాలు అనుసరించిన ఆర్థిక క్రమశిక్షణ రాహిత్య చర్యలను కేంద్రం విధానాలు వివరించుతూనే మాజేవే పరిస్థితి ఏర్పడింది. ఇదంతా ఇలా వుండగా మనం దురాక్రమణ ఎదుర్కొనవలసిన స్థితి వచ్చింది. ఇదివరకటి కంటే ఎంతో ఎక్కువైన ప్రభుత్వం వుండాలి. ప్రభుత్వం సమైక్యంగా పని చేయాలి, చేస్తున్నట్లు ప్రజలకు కనబడాలి. మంత్రి వర్గంలో ముఖ్యంగా ఆర్థికమంత్రి భారాన్ని ఏమించి, పంతోషకరం కాని కొన్ని నిర్ణయాలు తీసుకోవాలి. ప్రధాని, సహచర మంత్రుల మద్దతులేని దే ఆర్థిక మంత్రి ఇటువంటి నిర్ణయాలను గైకొనజాలడు, వాటిని అమలు పర్చలేడు.

ప్రభుత్వం ఎలా పని చేస్తున్నదో ఈ పత్రంలో నేను వివరించదల్చుకొనలేదు. ఆర్థిక శాఖలు పరిగా పనిచేయటంలేదని నేను మీతో పలుమార్లు చెప్పాను. ఆర్థికమంత్రిగా, అనుసంధాన మంత్రిగా, అనుదినమూ ప్రణాళికా సంఘంతో నాకుగల సంబంధం దృష్ట్యా ఆర్థిక పరిస్థితి అభివృద్ధికి నాపై ఎంతో బాధ్యత వున్నది. అయితే నాకు లభిస్తున్న సహకారలోపం వల్ల నా కర్తవ్యం కష్టతరంగా వున్నది.

ఈ సంవత్సరం పై సంవత్సరం దేశం ఎదుర్కొనవున్న క్లిష్ట ఆర్థిక పరిస్థితివలన భర్పు ఎంతో తగ్గించుకొనవలసివున్నది. ఈ విషయంలో నాకు సహకారం చేయుటానికై మంత్రిత్వ కార్యదర్శి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించి వారు నాకు మేలు చేశారు. ఏమంత్రిత్వశాఖలోనయినా కొత్త విధిస్తే అది తమకే విధింపబడినట్లు ప్రతి మంత్రి భావిస్తూ వ్యక్తిగతంగా తీసుకుంటున్నారు. సమ శాఖ ఆర్థిక విషయాలలో ఆర్థిక మంత్రి బాధ్యుడు వుండరాదని ప్రతిమంత్రి భావిస్తున్నారు. ఈ విషయంలో విద్యామంత్రిత్వ శాఖ భావాలను వెల్లడించే ఒకవార్తను టైమ్స్ పత్రికనుండి కత్తిరించి మీకు పంపుతున్నాను. ఈ పరిస్థితులలో వచ్చే సంవత్సరం బడ్జెట్టును నేను ఏ రకంగా రూపొందించగలనో నాకు తెలియటంలేదు.

రాష్ట్రాలు అనుసరిస్తున్న పరోక్ష విరాకరణ బోటిని గురించి మీకు నేను తెలియజేశాను. 1965 డిసెంబరు 10 వ తేదీ నాటికి రాష్ట్రాలు తీసుకున్న హోల్డ్ (డెడ్) మొత్తం 50 కోట్ల రూపాయలు. ఆ తారీఖుకు అనధికారయుతమైన హోల్డ్ (డెడ్) 117 కోట్లు. ఇట్లా తీసుకొనకుండా వున్న రాష్ట్రాలు బెంగాల్, బీహారు, ఉత్తరప్రదేశ్, పంజాబులు మాత్రమే. రాష్ట్రాలకు డబ్బు అవసరమై నప్పుడల్లా ఈ విధంగా హోల్డ్ (డ్రా) ల పెంచటానికి కేంద్రం ఒక బ్యాంకుగా వ్యవహరించజాలదు. ప్రస్తుత పరిస్థితిలో ఇది అసాధ్యం. నేను రాష్ట్రాల విషయంలో ఖచ్చితంగా వ్యవహరించాలంటే మీ మద్దతు పూర్తిగా వుండటమే చాలదు వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు గూడ మీలాగా నాకు మద్దతు ఇవ్వాలి.

నేను మీకు ఏవో కథలు చెప్పాలని అనుకొనటంలేదు. ప్రభుత్వ విధానాలు నాపేనన్నట్లుగా కొందరు కేంద్ర మంత్రులు నిత్యం నాపై దుష్ప్రచారం కొనసాగిస్తున్నారు. మన ఆర్థిక విధానాలను కొంత పునర్వ్యవస్థీకరించాలని నేను లోగడ మీకు వ్రాశాను. అయితే మన సహచరులలో కొందరి నైతిక విధానాలను కేవలం నేనే బాధ్యుడిని అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు" అని శ్రీ కృష్ణమాచారి వివరించారు.

శ్రీ కృష్ణమాచారిపై వచ్చిన ఆరోపణల విషయంలో తాము భారత ప్రధానమంత్రి మూర్తిని రహస్యంగా సంప్రదించి అయన అభిప్రాయం తెలుసుకొంటామనీ, విచారణ చేయవలసిన అవసరం లేదని అయన అభిప్రాయపడితే, ప్రజలకు, పార్లమెంటుకు అసాధ్యమైన పద్ధతిలో ఒక చర్య తీసుకొనవలసి ఉంటుందనీ డిసెంబరు 29 వ తేదీన ప్రధాని వ్రాసిన ప్రత్యుత్తరంలో తెలియజేశారు.

ఈ విషయాన్ని లాల్ బహదూర్ శాస్త్రి మూర్తి అభిప్రాయానికై వదిలేయటం తప్పనిసరి అని ఒక ఆనారోగ్యమైన అలవాటును దారి తీస్తుందని డిసెంబరు 30 వ తేదీన ప్రధాని లేఖలో శ్రీ కృష్ణమాచారి స్పష్టం చేస్తూ డిసెంబరు 31 వ తేదీ సమాధానం తాము పదవివిరమణ చేయగలమని తెలియజేశారు.

శ్రీ కృష్ణమాచారి తీసుకొన్న నిర్ణయం పట్ల ప్రధాని డిసెంబరు 31 వ తేదీ వ్రాసిన జవాబులో విచారం వెల్లడిస్తూ శ్రీ కృష్ణమాచారి పదవివిరమణ అనుకు తిరిగి రాలేరు అధిపత్యిస్తూ, అయన అలాగానూ అంగీకరించవలసిందిగా తాము రాష్ట్రపతికి సిఫార్సు చేస్తున్నామని తెలియజేశారు.

తమపై వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర న్యాయాధికరణ సంప్రదించకుండానే ఒక నిర్ణయంతీసుకొనటం కష్టమేనికాదని నాకు ఆర్థికమంత్రి తమ సమాధానాలలో ప్రధానికి తెలియజేశారు. దేశంలో భద్రపరంతులు, పలుకుబడి గలవారిపై చట్టబద్ధంగా చర్య తీసుకొనే పీ ఆర్థికమంత్రి అయినా కష్టాలను ఎదుర్కొనకతప్పదు.

"నేను పదవిలో లేకపోతే తాము పంచదార పోగుచేసుకొనవచ్చునని కొందరు వ్యాపారస్తులు తెలుపుతున్నారు. కాని ప్రభుత్వ విధానాలు నా ఒక్కడినే అని సమష్టి బాధ్యతలను రూపొందినవని వారు మరిచిపోతున్నారు" అని అయన అన్నారు.

"కామరాజ్ ప్రసక్తిలేదు"

తమపై విశ్వాసం ఉన్నదా అనే విషయంలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు చోటులేదని, అది తమను ప్రధానికి మధ్యనున్న విషయమని శ్రీ కృష్ణమాచారి అన్నారు.

ఒక ప్రశ్నకు అయన సమాధానం చెబుతూ తమపై వచ్చిన ఆరోపణలపై ఏవైనా విచారణ జరుపవలసిన్తే స్వతంత్ర పాలనిగా తాము దానిని ఎదుర్కొనగలమని అన్నారు.

తమ భవిష్యత్కార్యక్రమం గురించి అయన చెబుతూ తాము ఢిల్లీలోనే ఉండి యిక్కడి పరిస్థితులను చూస్తూ కాలం గడుపగలమని అన్నారు.

తమ పుత్రుల వ్యాపారం విషయంలో తాము ఎట్టి శ్రద్ధ గైకొనలేదని శ్రీ కృష్ణమాచారి ఏకీకరించారు.

నిజానికి నా పుత్రులకు సంబంధించిన విషయాలలో నా, వా మిత్రులకు సంబంధించిన విషయాలలోను ఏదేనా నిర్ణయాలు తీసుకొనవలసి వచ్చినట్లయితే అప్పటి ప్రధాని గాని, మరొక మంత్రిగాని ఆ నిర్ణయాలు చేసేవారు. నా కుమారులు చేసినదానితో నాకు ఎట్టి సంబంధమూ లేదు. అదీ కాక నా కుమారులకు కొన్ని హక్కులు ఉన్నాయి. వారి తండ్రి ఆర్థికమంత్రి అయినంత మాత్రాన వారిని యిందులోనికి యీడ్చటం సబబుగాదు. నేనే గనుక వారి విషయంలో శ్రద్ధ తీసుకొని ఉంటే వారు ఒక చిన్న టక్కు ఫ్యాక్టరీ కట్టి ఉండేవారే" అని అయన అన్నారు.

తమపై వచ్చిన ఆరోపణలపై తమ సహచర మంత్రి ఒకరుగాని, కొందరు గాని విచారణ జరుపటం తమకు ఆమోదయోగ్యం అనీ, అయితే మూడవ వ్యక్తి వీటిపై విచారణ జరుపటం తమకు యిష్టం లేదని శ్రీ కృష్ణమాచారి స్పష్టం చేశారు. అయితే తమ మూడవపై ప్రధాని నిర్ణయం వహించారు.

తమపై వచ్చిన ఆరోపణ పత్రాలు ప్రధానివద్ద ఉన్నాయనీ, ఆ పత్రాలను బట్టి తాము (శ్రీ కృష్ణమాచారి) దోషి అని ప్రధాని భావించినపోతే యిక రెండవ అభిప్రాయం ప్రసక్తే రాదు. అట్టి భావమే అయినచో తేడ్పడ్డ ఒక వ్యక్తి యిచ్చిన తీర్పువలన నాపై నేరారోపణ అయినట్లే అవుతుందని నేను భావించాను. ఈ విధంగా ప్రధానమంత్రిలో నమ్మకం కలిగించటం ఏ ఆర్థికమంత్రికి శ్రేయస్కరం కాదని అయన అన్నారు.

తమపై వచ్చిన ఆరోపణల విషయమై అయన క్లుప్తంగా పేర్కొన్నారు.

"సంవత్సరాల క్రితం నేను వాణిజ్య శాఖా మంత్రిగా వుండగా నా పుత్రులకు లాభదాయకంగా వుండాలని కొన్ని సంవత్సరాలకు అవసరమైన దిగుమతి విధానం ఏర్పరచానని ఒక ఆరోపణ చేశారు. ఇటువంటి అభిప్రాయమైన అర్థదాయకమైన ఆరోపణకు నేను జవాబు చెప్పదలిచాను.

ఈ సందర్భంలో ఫిట్నుగేర్ పరిశ్రమ విషయం గ్రహించ కొన్నాను. ఈ పరిశ్రమ విషయంలో స్వయం స్థానాలకు నిర్ణయం తీసుకొన్నాను. మద్రాస్ కొన్ని ప్రాంతాలపై ఏ ఆరోపణ జేయబడినదో దానిని బట్టి నా నిర్ణయాన్ని వెల్లడించ వలసి వస్తుంది. ఈ విధంగా నా పుత్రులతోగాని వారి వ్యాపారాలతోగాని నాకు ఎటువంటి సంబంధం లేదు.

మరో పరిస్థితి టి. వి. సుబ్బరాం అయ్యంగార్ విషయంలో ఉత్తర్వులు జారీ చేయటానికి నేను స్వయంగా నిరాకరించినా అప్పటి ప్రధాని ఆ పరిస్థితి లైసెన్సు యిచ్చారు.

ఒక జర్మన్ సంస్థ తోడు పెట్టుకొనాలని నేను నా పుత్రుల విషయంలో ప్రత్యేక సిఫార్సు చేస్తానని ఆరోపించారు. నాలోగాని, నా పుత్రులలోగాని ఎట్టి సంబంధంలేని ఆ జర్మన్ సంస్థే స్వయం ఏర్పడింది."



ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన 11 వ జాతీయ బాలబాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో పురుషుల ఛాంపియన్ షిప్ గెలుచుకున్న ఆంధ్ర జట్టు : కూర్చున్నవారు : ఎడమ నుంచి కుడికి—ఎం. సోమరాజు (మేనేజరు), డి. భావనారాయణ, టి. పిల్లయ్య (కెప్టెన్), ఎన్. ఐ. సుబ్బయ్య, వి. రామసోమారావు (కార్యదర్శి). నిలుచున్నవారు : ఎడమ నుంచి కుడికి—అహమ్మదుల్లా ఖాన్, టి. రామసోమారావు, సి. సదాశివరెడ్డి, ఆర్. వి. అప్పారావు.

రాష్ట్ర వార్తలు

డిటోనేటర్లు ప్రేలి ముగ్గురి మరణం

ఒకరికి గాయాలు : విశాఖ జిల్లా గ్రామంలో ప్రమాదం

హైదరాబాదు, జనవరి 3: గల భద్రత వారంవారు విశాఖపట్టణంలోని గనిసింగి గ్రామంలో కొండలు బ్రద్దలు కొట్టుటానికి దాచిన డిటోనేటర్లు ప్రేలి గురుకు అచ్చయ్య, గురుకు గంగినాయుడు, గురుకు దేముడు అనే ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు నేడుఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది.

డిటోనేటర్లకు నిప్పు అంటుకుని ఈ ప్రమాదం సంభవించింది. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని లక్కవరపుకోట ఆస్పత్రిలో చేర్చారు.

ఒక స్త్రీ చలిమంట వేసుకున్నదనీ, ప్రమాదవశాత్తూ మంట పూరిటికి వ్యాపించి, ప్రేలుడు పదార్థాలకు సోకిందనీ తెలియవచ్చింది. పూరింటిలో ఉన్న నలుగురు వ్యక్తులలో ముగ్గురు అక్కడి కక్కడే మరణించారు. నాలుగవ వ్యక్తిని ఆస్పత్రిలో చేర్చారు. ప్రేలుడు పదార్థాలు పట్టాం క్రింద రేగు సమోదు చేసుకొనటం జరిగింది. దర్యాప్తు కొనసాగుతున్నది.

గుడివాడ లయన్స్ క్లబ్

గుడివాడ, జనవరి 2 : గుడివాడ లయన్స్ క్లబ్ 2 వ చార్టర్ వార్షికోత్సవం నిన్న సాయంత్రం స్థానిక హామీయోపతి కాలేజీలోని విజేకానంద భవనంలో క్లబ్ అధ్యక్షులు డా. టి. వెంకటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. వైస్ ప్రెసిడెంటు శ్రీ టి. వి. శర్మ ప్రార్థనానంతరం కార్యదర్శి శ్రీ కె. లక్ష్మణ స్వామి ఇప్పటివరకు క్లబ్ చేపట్టిన వివిధ కార్యక్రమములను వివరించారు. జిల్లా డిప్యూటీ గవర్నరు శ్రీ జి. కె. దామోదరరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ అనతికాలంలో ఈ క్లబ్ సాధించిన ప్రగతికి సంతసము వెలిబుచ్చారు. శ్రీయుతులు బి. రామమోహనరావు, బి. సుబ్బరాజు, కె. సూర్యనారాయణరావు, శ్రీ యం. లక్ష్మీమోహనరావు గార్లను నూతన సభ్యులుగా జోసెఫ్ ఛైర్మన్ శ్రీ కె. సీతారామారావు చేర్చివేశారు. డా. వై. లక్ష్మణ మూర్తి వందన సమర్పణ గావించారు. శ్రీ కె. వి. సుబ్బారావు అండ్ పార్టీ లలిత సంగీత కచేరి చేశారు. ప్రారంభంలో డిప్యూటీ గవర్నరు శ్రీ దామోదరరావు ఈ క్లబ్‌కే స్థానిక ఆర్. టి. సి. బస్‌స్టాండులో ఏర్పాటు చేయబడిన ప్రయాణికులాపేడ్‌కు పునాది వేశారు. డిపో మేనేజరు శ్రీ టి. వి. సుబ్బారావు తమ అభివందనములు తెలిపారు. (స్వ. వి.)

విజయవాడ ఫ్యూమరీ

విజయవాడ, జనవరి 1 : పరిశ్రమల శాఖ ప్రాంతీయ జాయింటు డైరెక్టరు శ్రీ కె.సి. అస్సానా నిన్న సాయంకాలము ఇక్కడి సత్యనారాయణపురంలో విజయవర్ఫ్యూమరీ కంపెనీ ప్రారంభోత్సవంచేస్తూ పరిమళ ద్రవ్య పరిశ్రమ భారతదేశంలో అనారాగా అభివృద్ధి చెందిన కుటీర పరిశ్రమ అని, ఆ పరిశ్రమ సక్రమంగా అభివృద్ధిచెందినట్లయితే వేలాది స్త్రీలకు లాభకర ప్రయోజనం కల్పించుటమే గాక పూలను తదితర సుగంధ ద్రవ్యాలు ఎక్కువగా ఉత్పత్తిచేసి విదేశమారకంకూడా సాధించటం సాధ్యంకాగలదు అన్నారు.

ఈ ప్రారంభోత్సవానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి.ఎస్. రాజు అధ్యక్షత వహించారు. శ్రీమతి వి. కోటేశ్వరమ్మ, శ్రీ ఎస్. వి. ఎస్. నరసింహారావు (పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టరు), పాల్గొనారు.

శ్రీ బోసగిరి శంకరయ్య స్వాగతం చెప్పారు. శ్రీ కొత్త వెంకటరావు వందనసమర్పణచేశారు.

నాగార్జునసాగర్ పద్ధ క్వారీ పనివారి సమ్మె

జీతాలు పెంచాలని ఆందోళన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: నాగార్జున సాగర్ కంకర క్వారీలో పనిచేస్తున్న సుమారు 500 మంది కార్మికులు జీతాలు పెంచాలన్న తమ వాదానికి అనుగుణంగా శనివారం రాత్రి సమ్మె చేశారు.

సమ్మెకారులు తమ సాధక బాధకాలను తెల్పుకునేందుకు లేబర్ వెల్ఫేర్ కార్యాలయానికి పూరేగింపుగా వెళ్ళినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది. జీతాలు పెంచాలని కోరుతూ మొదటి జట్టు కార్మికులు డిసెంబరు 27 వ తేదీన సమ్మె చేశారు.

విజయవాడ నాటుపొగాకు వర్తకులు

విజయవాడ నాటుపొగాకు వర్తకసంఘానికి 1966 సంవత్సరానికి శ్రీయుతులు గూడూరు నాగయ్య (అధ్యక్షులు) కొత్తమాటు అన్న పూర్ణయ్య (ఉపాధ్యక్షులు), కె. రామనాథం (కార్యదర్శి) శ్రీ ఆకిరి రామారావు (సహాయ కార్యదర్శి) కుందా సత్యనారాయణ (కోశాధికారి) గను, మరో 17 మంది సభ్యులుగను ఎన్నుకొనబడ్డారు.

ఆదివారం రోజున ఏ పేగాకు వ్యాపారమైనా, సరుకు సభ్యుడైనా ఏ కమీషన్ కొట్టు వర్తకుడైనా సరుకు శాంపిల్ చూపినను కొన్నా ఆ వ్యాపారస్థులకి మిగతా కమీషన్ కొట్టు వారు సరుకు అమ్మకూడదని నిర్ణయించారు. ఏకగ్రీవంగా తీర్మానించారు ఈ తీర్మాన ప్రతిని ప్రతి కమీషన్ దారుడు, తన కొట్టులో వారి భాతాదార్లకు అగుపడేట్లు నోటీసుగా ప్రకటించాలని తీర్మానించారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.]
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30 సా॥ 6: రా॥ 9.

గురువారం; జనవరి 6

హైదరాబాద్ -ఎ
(405.4 మీ)

ఉ. 6.30 సంగీతాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంతీయ 7.30 మీన 7.45 సంగీత శిక్షణ 8.15 పంకీర్తనం.
మ. 11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 2.00 సుగంధంగీత 2.20 పరోడ్.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాల మిరోర్ 6.15 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యాపారాయిక విషయాలు7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 చదువరంగం 7.45 రాగం, తానం, పల్లవి 9.30 అ. భా. సం.నా. కార్యక్రమము 10.35 జాగరుకుడు.

హైదరాబాద్ -బి
కడప (265.5 మీ)
విశాఖపట్నం (322.6 మీ)

ఉ. 6.30 ఏ వరి 8.00 ఏ వరి 11.45 ఏ వరి.
మ. 12.30 ఏ వరి 1.00 మీన 1.30 ఏ వరి 2.00 మీన.
సా. 5.30 ఏ వరి 7.15 ఏ వరి 8.30 సుబ్బలక్ష్మి సంగీతం 9.30 ఏ వరి 10.35 జాగరుకుడు.

విజయవాడ
(357.1 మీ)

ఉ. 6.30 సంగీతాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తిముక్తావళి 7.15 ప్రాంతీయ 7.30 సంగీత శిక్షణ 7.45 నాట పదులు 8.30 దత్తాత్రేయపాదుగారి జీ.
మ. 11.45 పాటశాలలకు 12.05 గానమధ 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నాదస్వరం.
సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 గ్రామలక్ష్మి 5.50 బాలమిరోర్ 6.05 వాద్యబృందం 6.15 ప్రాంతీయవార్తలు 6.30 వ్యాపారాయిక విషయాలు 7.15 దీక్ష 7.25 ముఖ్య ప్రకటనలు 7.30 చదువరంగం 7.45 రాగం, తానం, పల్లవి. 8.45 వాద్యసంగీతం 9.30 అ. భా. సం. నా. కార్యక్రమము 10.35 జాగరుకుడు.

మద్రాస్ -ఎ
(416.7 మీ)

ఉ. 6.00 సంగీతాతరం 6.05 టి. పి. వైద్యనాథన్ 6.45 తుదిప్పాడలగల 7.00 తిరుప్పావై, తిరువేంబావై 7.15 త. వా. 7.30 సంగీతామృతం 8.15 రాగం, తానం, పల్లవి 9.00 ప్రసంగం 9.15 ఎస్. ఎ. ఖుద్దూస్ 9.45 మధురగీతం 10.30 వివిధ భారతి రిలే 11.55 ప్రాంతీయ పెయిదిగలో
మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 హిందీ పాటలు 1.00 ఎస్. ఎ. ఖుద్దూస్ 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 గోటువాద్యం 2.30 వివిధభారతి రిలే 3.45 వివిధభారతి రిలే
సా. 6.15 పెయిది కుప్పుగలో 6.20 మధురగీతం 6.45 మువ్వేట్రి పిడ్డె 7.00 చిత్రగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయ దారులకు 8.00 టి. రాజం అయ్యర్ 9.15 లటలమీద్ద 9.30 అ. భా. సం. నా. కార్యక్రమము 10.40 చిత్రగానం 11.00 పాశ్చాత్యసంగీతం 12.00 జాగరుకుడు.

మద్రాస్ బి
(211.3 మీ)

ఉ. 6.30 సంగీతాతరం 6.35 ఏ వరి 6.45 ఏ వరి 7.15 సంగీతముంబరి 7.30 ఏ వరి.
మ. 12.30 ఏ వరి 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మహిళాముంబరి.
సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఏ వరి 6.20 స్థానిక ప్రకటనలు 6.40 బాల నారాయణమూర్తి 7.15 మీన, పేదపు 7.30 గీతమాలిక 9.30 అ. భా. సం. నాటక కార్యక్రమము 10.35 జాగరుకుడు.

సాహిత్యము-సంఘం తిరుపతిలో కవితాగోష్ఠి

తిరుపతి, డిసెంబర్ 28 : శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యవిద్యా కళాశాల తిరుపతి, సాంస్కృతిక వారోత్సవ పండగ్యమున ఈ నెల 23వ కవిసంమిత గోష్ఠి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ లిబ్రేరియన్ శ్రీ బంధారు సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగినది. తిరుపతి—తిరుపతి దేవస్థానం, ధర్మకర్తల సంఘాధ్యక్షులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు ప్రారంభోత్సవం జరిపిరి. శ్రీయుతులు అనంత జానకిరామయ్యగారు, శ్రీ సాధు వీరస్వామియాయుడుగారు, శ్రీ విశ్వనాథ అరుణాచలంగారు శ్రీ బి.వి. శ్రీనివాసాచార్యులుగారు శ్రీ పి. సుబ్రహ్మణ్యయ్యగారు మరియు కళాశాల విద్యార్థులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

శ్రీ సుబ్బారావు తమ అధ్యక్ష ఉపన్యాసములో ఇట్లు నుడివిరి :

అందము ఆనందమునొందుటయు. అట్టి కలలు అందాలరాశులే. అందాలే కళాకారులు. అందము మన జీవనము ప్రసాదించునవే. ఆ కళాకారులలో అగ్రగణ్యుడు కవి. అనుదినము నాలుగు కళలలో కవిత్వము ఉత్తమోత్తమ కళలని అందరు అన్నదున్న విషయమే. దీనికి కారణములకలన్నింటికంటే కవితాకళకున్న శాశ్వతత్వము, విశ్వజనీనత్వము. కవిత్వకళనర్వకాలను అందును, సర్వదేశములందును విశ్వరక్షణ మనుట—మానవశ్రేయస్సుకును Human Progress కల్గించును. ప్రపంచములో కవితావృష్టి జరిగినదానాటినుండి ఈనాటివరకు, ముందేనాటికైనను దీని లక్ష్యమింతే!—హోమరు, డాంటె, షేక్స్‌పియర్, టాల్‌స్టాయ్, వాల్మీకి, వ్యాసుడు, కాళిదాసు, తిక్కన, టాగూరు వంటి మహాకవులు ఈ లక్ష్యసాధనకే మహాద్భుత కవితా కళను సృష్టించిరి. వీరి కావ్యరాజము అన్నియు అమర కావ్యములే!

ప్రపంచమునకు సృష్టికర్త బ్రహ్మా. ఆ ప్రపంచమును మంచిమార్గమున నడిపించు సాహిత్య సృష్టికర్త కవిబ్రహ్మ. కవికలమున బయలుదేరిన శబ్దశక్తి బాంబులకంటెను బలియనదైనది! పాపపంకిలమైన జనమాలిన్యములో కూడిన మానవ సమాజమును పరిశుద్ధము గావించి సర్వ



తాష్కెంట్ తర్వాత భారత దేశానికి తిరిగివచ్చిన శ్రీ గురుగోవిందసింగు ఆయుధాలను ఈ నెల 1 వ తేదీ పాలం విమానాశ్రయంలో దింపుకుంటున్న ప్రధాని శ్రీ శాస్త్రి, శ్రీ నందా.

నిష్కల్మష హృదయంతో శాస్త్రి ప్రయాణం

రాష్ట్రపతి వివరణ

చండీఘర్, జనవరి 3: ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిష్కల్మష హృదయంతో తాష్కెంట్ వెళ్లారని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ చెప్పారు.

ప్రధానమంత్రి తమను నిన్న రాత్రి కలిసికొన్నప్పుడు ప్రజలను సన్నిహితం చేసే విధానాన్ని అవలంబించవలసినదిగా తాము శ్రీ శాస్త్రికి తెలిపామన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రధాని తమ శక్తికొలదీ కృషి చేయగలరనడంలో సందేహం లేదన్నారు.

భారత సైన్స్ కాంగ్రెస్ 55 వ మహాసభకు ఉబ్బెకిస్థాన్ సైన్సులకాడమీ అధ్యక్షుడు పంపిన సందేశానికి రాష్ట్రపతి పై విధంగా సమాధానం ఇచ్చారు.

అకాడమీ అధ్యక్షుడు పంపిన సందేశాన్ని మనస్తత్వశాస్త్రజ్ఞుల ప్రతినిధి వర్గంలో ఒక సభ్యుడు అయిన ప్రొఫెసర్ యు ఆరిపోవ్ చదివారు.

న్యూఢిల్లీ, జనవరి 3: రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడు చండీఘర్‌నుంచి ఢిల్లీకి తిరిగి వచ్చారు.

అప్పర్ ఓల్టాలో సైనిక ప్రభుత్వం

అడిడ్జాన్, ఐవరీకోస్ట్, జనవరి 4:

అప్పర్ వోల్టాలో సైన్యం అధికారం హస్తగతం చేసుకొన్నదని, సైన్యాధికారి లెఫ్టినెంట్ కిర్నల్ సాంగోల్ లమిజానా నేడు రేడియోలో ప్రకటించారు.

ఒవాడౌగా రేడియోలో మాట్లాడుతూ, అప్పర్ వోల్టా అధ్యక్షుని మారిస్ యామియోగో అధికారాలను తాము కైవసం చేసుకొన్నామని ఆయన చెప్పారు.

నిన్న రాత్రి ఆ అధ్యక్ష భవనానికి ముందు గుమికూడిన ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ, తమ బాధ్యతలను స్వీకరించవలసిందిగా తమను ప్రజలు కోరారని, అంటవల్ల సైన్యం ఆ బాధ్యతలను స్వీకరిస్తుందని ఆయన చెప్పారు.

ఒకరోజుపాటు సమ్మె, ప్రదర్శనలు జరిగిన పిదప ఇది జరిగింది.

అధ్యక్ష భవనంలోనే వున్న అధ్యక్షులు మారిస్ యామియోగోను ఆయన మంత్రులను, ప్రదర్శక గుంపులనుంచి పరిరక్షించటానికి, సైనికదళం భవనంచుట్టూ కాపలాకాసింది.

జంటనగరాల్లో రేషనింగ్

ఫిబ్రవరి 1 నుంచి అమలు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, జనవరి 4: జంట నగరాలలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి రేషనింగ్ అమలులోకి వస్తుందని అసాధారణ గెజెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది.

హైదరాబాదు శివారులో గల యీ క్రింది 28 గ్రామాలలో కూడా రేషనింగ్ ప్రవేశపెడతారు. (1) మల్లికాజిగిరి (దీని శివార్లు మిరాజల్ గూడ, తుకారాంగేట్, ఉప్పుర గూడ, దొంగలకొల్వా, పపులాలి, సఫీల్‌గూడా, నేరేడిమెట్ట, రామకృష్ణాపురంతో పాటు), (2) లాల్‌పేట, (3) అమ్ముగూడ, (4) యూసఫ్ (5) కొకూరు, (6) ఆల్వాల్ (దీని శివార్లు కొత్తబస్తీ, వెంకటాపురం, దొడ్డి, ఖంజీగూడ, కావల్‌రీ బారెక్స్, లోతుకుంటతో పాటు), (7) తుర్కాపల్లి, (8) మామిడిపల్లి, (9) ఫిట్జన్‌గూడ, (10) బోయపల్లి, (11) సీతారాంపురం, (12) హష్మత్‌పేట, (13) అక్బర్‌జా, (14) ఫిరోజ్‌గూడ, (15) బాలనగర్, (16) యాదవపేట, (17) కుకట్‌పల్లి, (18) ఫతేనగర్, (19) దర్గాహుస్సేన్ షానాలి, (20) బద్వేల్ (21) అబ్దుల్లాపురం, (22) ఉప్పరపల్లి, (23) హైదర్‌గూడ, (24) బండ్ల గూడా, (25) షంషాపేట, (26) లింగోజీ గూడ, (27) పరూర్‌నగర్, (28) రామన్నపురం.

—o:o—

భద్రతా మండలికి భారత్ పోటీ

న్యూయార్క్, జనవరి 3— సమితి యొక్క భద్రతా మండలిలో ఆసియా దేశాలకు గల ఒక స్థానానికి భారత దేశం ఈ సారి జరగబోయే ఎన్నికలకుగాను తన అభ్యర్థిత్వం దాఖలు చేసింది.

ప్రస్తుతం జోర్డాన్ ఈ స్థానంలో వున్నది. తదివంతరం సమితి 21 వ సర్వసభలో జరిగే ఎన్నికలలో భారత్ పోటీ చేయనున్నది.

లోగడ 1950, 1951 లలో భారత్ మండలిలో ఈ సభ్యత్వాన్ని పొందివున్నది.

జాపీ పాకెట్ రేడియో

జపాన్ పాకెట్ రేడియో సృష్టి. పెద్ద రేడియో వలెశబ్దానంతను. ట్రాన్‌సిస్టర్స్, లౌడ్‌స్పీకరు గ్యారంటీ. జపాన్ తయారు. నడుస్తూ సంగీతం వినవచ్చును. స్థానికంగా ప్రపంచ కేంద్రాలు వినవచ్చును. పాడుటకు, మాటలకు సిద్ధముగా వంపబడును. టార్చిసెల్లలతోపనిచేయును. సైజు చిన్నది. బరువు లేదు. 3 యేండ్లు గ్యారంటీ. నెం. TP —88 వెల. రు. 35. వి. పి. పి. చార్జీలు రు. 4; రేడియో కేస్ రు. 5.

ATLAS LIT. CO. (AP-88)
P. O. Box 1329. DELHI-6

హైదరాబాదు నగర అభివృద్ధి

పెంచు రామానాయుడు సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 4: దేశ రెండవ రాజధాని నగరంగా హైదరాబాదును తీర్చి దిద్దేందుకు కృషి చేయవలసిందిగా పౌరసమితి అధికారులను పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ వెంకటరామానాయుడు కోరారు. విశ్వ పాయంకాలం హిమాయత్ నగర్ వద్ద ఆంధ్రకాగ్రెస్ పంతొమ్మిదవ మంత్రి ప్రారంభోత్సవ సభలో విద్యుత్తులో అభివృద్ధి చేయడం కార్పొరేషన్‌కు చెడు పేరు తెస్తుందనీ, అందుకు పనులలో జాప్యం చేయరాదనీ పౌరాధికారులకు తెలిపారు. ఈ పంథాను నిర్మాణానికి సంబంధించి తగిన సమయంలో ప్రభుత్వ బడ్జెట్‌ను కార్పొరేషన్ కోరుతుంది, యందులో ఇప్పుడు జరిగిన అనవసరమైన ఆలస్యాన్ని తొలగించేస్తున్నారు.

పట్టణంలోని రోడ్లను వెడల్పు చేయటానికి, విస్తరించడానికి కార్పొరేషన్, రోడ్డు వెడల్పు పన్ను కొంత మొత్తాన్ని కేటాయించాలన్నారు.

మేయరు శ్రీమతి పద్మజీదేవి సభకు అధ్యక్షత వహిస్తూ, కార్పొరేషన్‌కు యిప్పుడున్న రు 10 లక్షల గ్రాంటు చాలదనీ, మరింత అధిక మొత్తం యివ్వాలనీ కోరారు. పట్టణాభివృద్ధి పథకాలను అమలు చేయడానికి దానికి కనీసం రు 25 లక్షల గ్రాంటు అవసరమన్నారు.

అంతకు ముందు కమిషనర్ శ్రీ అజిత్ కార్పొరేషన్ ఆర్థిక పరిస్థితిని వివరించారు.

డిప్యూటీమేయరు శ్రీ గ్యూత్ అలీ, కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ కె. వి. వి. సుబ్బారావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ జగ్‌జీవన్ పరిషద్ ప్రార్థనతో సభను ముగించారు.

—o:o—

ఆహార సంక్షోభానికి పలుకుబడిగల రైతులే కారణం-ముఖ్యమంత్రి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) విశాఖపట్టణం, జనవరి 4:

ఆహార ధాన్యాల సేకరణలో ప్రభుత్వంతో సహకరించవలసిందని రాష్ట్రంలోని రైతులకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆహార సంక్షోభానికి పలుకుబడిగల రైతులే కారణమని ఆయన విమర్శించారు.

నేడిక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇంకా ఇలా అన్నారు "తమ విధానాన్ని జనరంజకం చేయడంలో మేమంతా ఉన్నాము. రైతులను కోరుతున్నాను. దీనిని పృథక్‌చేయకుండా మైనారులకు దోహదంగా ఆహార ధాన్యాలను సేకరణ చేయడమని కూడా కోరుతున్నాను.

"ప్రస్తుతం ఆహార పరిస్థితి అంత అధ్వాన్నం కావడానికి కారణం పలుకుబడిగల రైతులే. ప్రజలు ఆకలితో మలమటూడే అనంతపురం జిల్లా నుంచి కూడా భారీఎత్తున దొంగచాటుగా ధాన్యాలు రవాణా చేయడం మీద్రుచేయు. దొంగరవాణాను నిరోధించడంలో ప్రభుత్వ యంత్రాంగాన్నివారు అవినీతిపరులు కూడా చేస్తున్నారు."

మిల్లర్ల ద్వారా మార్కెటింగ్ సేకరణ జరగాలన్న సభపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాటను ప్రస్తావించి, సేకరణకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులు ఉల్లంఘించే వారిపట్టు యిస్తారని కాంగ్రెస్ నాయకులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

తూర్పు ఆంధ్రప్రదేశ్ కృష్ణాగోదావరి ప్రాంతాలలో 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు స్వల్పంగా కలగవలసి అయిన అన్నారు. ప్రస్తుతస్థితి గురించి చెప్పుతూ, ఇటీవల జిల్లాలలో పరిస్థితి బాగానే ఉన్నాయన్నారు.

కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని ఆసరాగా తీసుకొని, అవినీతి చర్యలకు దిగడాన్ని విమర్శించారు.

సభాపతి శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, అవినీతికరమైన ప్రభుత్వ యంత్రాంగం రైతులకు బాధాకరంగా ఉన్నదని విమర్శించారు. చెకింగ్‌పోస్టులు ప్రజలు పీడించేవిగా తయారయ్యాయన్నారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులలో లెక్కలకు, వాస్తవ పంటకు సంబంధాలు లేకుండా ఉన్నదని హెచ్చరించారు

"తాష్కెంట్ సభ ఫలప్రదం కావాలి"

ఆఫ్ఘనిస్తాన్, పాక్‌ల సంయుక్త ప్రకటన

కాబూల్, జనవరి 3—తాష్కెంట్‌లో అధినాయక సభ ఏర్పాటు చేయడానికి రష్యా చేసిన ప్రత్యేక కృషిని ప్రశంసిస్తూ, నేడు పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌లు ఒక సంయుక్త ప్రకటనను జారీ చేశాయి.

ఉభయ దేశాల నాయకుల మధ్య చర్చలు పూర్తి జరిగాక తర్వాత ఈ సంయుక్త ప్రకటన విడుదల చేయబడ్డది. చర్చలు సుహృద్భావంతో జరిగాయని ఆ ప్రకటనలో పేర్కొన్నది.

తాష్కెంట్ సమావేశం మంచి ఫలితాలు ఇవ్వగలదని ఈ సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

ఆఫ్ఘనిస్తాన్ రాజు జహీర్‌షా, పాక్ నాయకుని ఆహ్వానాన్ని పురస్కరించుకుని పాకిస్తాన్ సందర్శనకు రాగలరని కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

—o:o—

రాష్ట్రీయ యువజన కాంగ్రెస్ కాన్వీనర్‌గా గోవర్ధనరెడ్డి

హైదరాబాదు, జనవరి 3: శ్రీ పి. గోవర్ధనరెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ యువజన కాంగ్రెస్ తాత్కాలిక సంఘం కన్వీనర్‌గా అఖిల భారత యువజన కాంగ్రెస్ సంఘం నియమించింది.

విశాఖలోనే 5 వ ఉక్కుఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి విశ్వాసం

హైదరాబాదు, జనవరి 3: ప్రభుత్వ రంగంలో నెలకొల్పడానికి తలపెట్టిన అయిదవ ఉక్కు కర్మాగారం విషయంలో ఆంగ్లో అమెరికన్ పరిశీలక బృందం నివేదికను భారత ప్రభుత్వం మన్నించి అధికారికంగా ప్రకటించగలదనే విశ్వాసాన్ని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యక్తం చేశారు.

ఈ నెల "ఆంధ్రప్రదేశ్" పంచికలో "1965 కు విడ్కోలు— 1966 కు స్వాగతం" అనే అంశంపై విలేకరులతో శీలక బృందం విశాఖను అనువైన స్థలంగా తేల్చి చెప్పడం గతం ఏడాది జరిగిన అత్యంత ప్రధానమైన సంఘటనగా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పారిశ్రామిక అసమానత్వం లోటును యీకర్మాగారం భర్తీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ 1965 లో సాధించిన ముఖ్యంగా పారిశ్రామిక రంగంలో— విజయాలను పేర్కొంటూ, ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

హైదరాబాద్, జనవరి 3—డిసెంబరు 31 వ తేదీన చెల్లంపల్లినుండి హైదరాబాద్ వెడుతున్న రోడ్డు రవాణా సంస్థ బస్సు ఒక ప్రమాదానికి లోనయినందున 65 సంవత్సరాల స్త్రీ చనిపోయినట్లు ఇక్కడికి వచ్చిన వార్త వలన తెలుస్తున్నది.

శాస్త్రి - అయూబ్ ప్రయివేటు చర్చలు

తాష్కెంట్, జనవరి 4: పరిత్రాత్మకమైన అధినాయక సభ ప్రారంభ సమావేశం (బహిరంగంగా) జరిగిన అంతరం వెంటనే ప్రధాని శాస్త్రి, అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌లు నేడు ప్రయివేటు చర్చలు జరిపారు. ఈ ప్రయివేటు చర్చలు నేటి కార్యక్రమంలో నిర్ణయింపబడలేదు.

తమ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్న వాంఛను ఉభయదేశాల నాయకులు వ్యక్తం చేశారు. సోవియట్ ప్రధాని కోసిగిన్ పేర్కొన్నట్లు ప్రపంచ, దృష్టి తమపై కేంద్రీకరింపబడి ఉన్న విషయాన్ని కూడా వారు ప్రస్తావించారు.

అధినాయక సభ ప్రారంభ సమావేశం 50 నిమిషాలసేపు జరిగిన అనంతరం ఈ సమావేశం ముగిసినట్టు శ్రీ కోసిగిన్ ప్రకటించగానే వారు లేచి ఒకరికి అభిముఖంగా ఒకరు నడవగా, ప్రతినిధులు, పత్రికల వారు చుట్టుముట్టి ఉండగా శాస్త్రి—అయూబ్‌లు కరచాలనం చేసుకొని తమ ప్రసంగాలలో వ్యక్తపరచిన అభిప్రాయాలకు ఒకరినొకరు అభినందించుకున్నారు.

ఎరువుల కొనుగోలుకు అమెరికా సహాయం

(1వ పేజీ తరువాయి)

ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎన్. భాగ్యలింగం, అమెరికా తరుపున అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు సంబంధించిన మంత్రి హోదా కల డైరెక్టరు డా. జాన్ పి. లాయిన్ సంతకాలు చేశారు. అమెరికా రాయబారి శ్రీ బౌల్స్ ప్రస్తుతం దక్షిణ భారతదేశంలో ఉన్నందువల్ల డా. లాయిన్ ఈ ఒప్పందం మీద సంతకం చేశారు.

అత్యవసరమైన రసాయనిక ఎరువుకొనుగోలుకై భారతదేశానికి 5 కోట్ల డాలర్లు ఋణం ఇస్తున్నట్లు అధ్యక్షుడు జాన్సన్ డిసెంబరు 9 తేదీన చేసిన ప్రకటనకు ఈ ఒప్పందం అమలు జరుపుతోంది.

రసాయనిక ఎరువుల కొనుగోలుకు ఇంకా ఇంత విదేశీ ద్రవ్యం ఖర్చుచేయాలని భారత దేశం సంకల్పించింది. ఈ విధంగా సేకరించిన రసాయనిక ఎరువులు, ఆ ఎరువులు ఉత్పత్తి చేసే పదార్థాలు మూలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తిని సుమారు 30—40 లక్షల టన్నుల మేరకు పెంచే అవకాశం ఉంటుంది.

డిసెంబరు 10 వ తేదీ తరువాత తేరం చేసిన రసాయనిక ఎరువులకు ఈ ఋణ ద్రవ్యంనుంచి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని అమెరికా అంతర్జాతీయ సంస్థ, అమెరికాలోని భారతీయ సరఫరాల వ్యవస్థకు ఇటీవలే తెలియజేసింది.

రోడీషియాపై కామన్వెల్తు సభ

లాగోస్, జనవరి 3: నైజీరియా ప్రతిపాదన మేరకు రోడీషియా విషయమై చర్చించేందుకు లాగోస్‌లో కామన్వెల్తు రాజ్యాల సమావేశం జనవరి 11 వ తేదీనజరగనున్నదని నైజీరియా పరిశీలకుల శాఖ ప్రకటించింది.

ఆస్ట్రేలియా నిగ్రామంపై పాక్ మూకల దాడి

ఒక భారతీయుని మరణం

సిడ్నీ, జనవరి 3: ఆస్ట్రేలియా గోల్ పిలా జిల్లాలోని కాకటిపార పరిపాలన గ్రామంపై పాకిస్తాన్ సాయుధ మూకలు డిసెంబరు 31 వ తేదీ రాత్రి దాడి చేసినప్పుడు ఒక భారతీయుడు మరణించాడు ఆరుగురు గాయపడ్డారు.

పాకిస్తాన్ మూకలో ఇరవై మంది ఉన్నారని అంచనా. వీరు ఒక యింటిపై దాడిచేసి యింటిలోనివారిపై కాల్పులు జరిపారు. ఆనంతరం మూకలు యింటిని దోచుకొని కొంత అస్తిని ఎత్తుకు పోయాయి.

ఆస్ట్రేలియాలో కార్మికులుండే ఇర్జా గ్రామస్థులు పోలీసులకు సిగ్నలు ఇచ్చి ప్రాంతంలోకి ఎత్తుకు పోయారని మరొక అధికార నివేదికల్లో తెలుస్తోంది. గత రెండు నెలలోను మొత్తం 12 మంది భారతీయులు ఎత్తుకు పోయారు.

కింగ్‌జార్జ్ ఆసుపత్రిలో హౌస్ సర్జన్‌ల సమ్మె

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 3: ఈ ఆస్పత్రిలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో 103 మంది హౌస్‌సర్జన్‌లు సమ్మెటింపి సమ్మె చేస్తున్నారు. ఆసుపత్రి అధికారులు ఒక హౌస్ సర్జన్‌ను బర్తరఫ్ చేయడంకు నిరసనగా సమ్మె చేస్తున్నారు.

ఫ్యాకల్టీ పరిపాలకేంద్ర కార్యాలయానికి సమ్మె అందిన సమాచారం ప్రకారం ఒక సీనియర్ పరిశీలకుడు హౌస్ సర్జన్ ఇంటిలో ఒక రోజు ఒక హౌస్ సర్జన్‌ను కొట్టాడు. సమాచార అందగానే ఆ హౌస్‌సర్జన్ అధికారి అధికారులు సంబంధిత సీనియర్ పరిశీలకుడు సమ్మెకు ప్రారంభించారు.

దేశంలోని పరిశ్రమలకు ఉమ్మడి ఉత్పత్తి కార్యక్రమం

— టి. యన్. సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3:

దేశంలో పరిశ్రమలు లక్ష్యంకి వస్తేంచే ఒక ఉమ్మడి ఉత్పత్తి కార్యక్రమాన్ని అమలు చేయడానికి సిద్ధమవుతున్నట్లు పరిశ్రమల అధికారి సంపత్కరంనుంచి తీసుకుని తీరాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

పై విషయాన్ని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి. యన్. సింగ్ యిక్కడ నేడు జరిగిన పరిశ్రమల సమ్మేళనం యిక్కడ, రాష్ట్ర పరిశ్రమల సమ్మేళనంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

పరిశ్రమలు లాభాలు పొందిన పరిశ్రమలు అనుసరించిన ఒక విధానం అన్నిత్తి కార్యక్రమం రూపొందించడం సిద్ధాంతం చాలా రోజులుగా ఉన్నదని, కాని పరిశ్రమలే తమను రూపొందించే విధానాన్ని రూపొందించే దశలోనున్నాయని శ్రీ సింగ్ అన్నారు.

"అందువల్ల ప్రభుత్వం రూపొందించుకుంటుంది" అని ఆయన ప్రకటించారు.

గ్నిప్రమాదంలో 40 వేల ధాన్యం నష్టం

పిసపల్లిలో దుర్ఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3—గత ఆదివారం తూర్పు గోదావరి జిల్లాలోని పిసపల్ల గ్రామంలో సంభవించిన అగ్నిప్రమాదంలో 40 వేల రూపాయల విలువగల ధాన్యం నశించి, 40 గుడిసెలు భస్మమయ్యాయి. 6 పశువులు మరణించగా, ఇతర పశువులు ఇప్పుడు చిక్కి పోయి ఉన్నాయి. అగ్నిప్రమాదానికి అసలు కారణాలు తెలియవలసి ఉన్నదని ప్రకటించారు.

భారత విధానానికి కోసిగిన్ హర్షం

తాష్కెంట్, జనవరి 3— రేపు ఇక్కడ ప్రారంభమయ్యే అధినాయక సమావేశం నిర్ణయించిన భారతదేశం పాటిస్తున్న విధానానికి రష్యా ప్రధాని కోసిగిన్ హర్షం వెలిబుచ్చినట్లు తెలుస్తోంది.

శ్రీ కోసిగిన్‌తో నేడు శ్రీ శాస్త్రి జరిపిన చర్చలు అత్యంత సుహృద్భావ పూర్వకంగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉభయ దేశాల మధ్యలో సమస్యలు అమాంతంగా పరిష్కరించుకోవడానికి భారత, పాకిస్తానీలు సహకరించడానికి రష్యా విధానాన్ని శ్రీ శాస్త్రి ప్రత్యేకంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది.

—o:o—

చైనాతో దక్షోపిలా తెగతెంపులు

కోలంబో (సీలోన్), జనవరి 3— సీలోన్ మరియు చైనాల మధ్య రాయబార సంబంధాలు తెగతెంపులు చేసుకోవడం జరిగింది. 4 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ సంబంధాలు ఇప్పుడు తెగిపోయాయని ప్రకటించారు.

కె. సి. పి. లిమిటెడ్

(రామకృష్ణా సిమెంట్స్)

రిజిస్టర్డు ఆఫీసు: 38. మౌంట్ రోడ్, మద్రాసు. 6

ఫ్యాక్టరీ ఆఫీసు: పాచెర్ల, గుంటూరుజిల్లా, ఆం. ప్ర.

"కేసీపీ బ్రాండ్ పోర్ట్‌లాండ్ సిమెంటు"ను తయారు చేయువారు

1-1-1966 నుండి సిమెంటు వినియోగదార్లకు (ప్రభుత్వేతరులకు) సిమెంటు సరఫరా

సిమెంటుపై నిర్బంధము తొలగించినందున 1—1—1966 నుండి అమలు జరుపబడు నూతన పద్ధతులద్వారా సిమెంటు పంపిణీ విషయాన్ని సిమెంట్ అలాట్‌మెంట్ అండ్ కోఆర్డినేటింగ్ ఆర్గనైజేషన్ వారిచే 27—12—1965 తేదీన ఒక ప్రకటన జారీచేయబడిన విషయము ప్రజలందరికి తెలిసియేయుండవచ్చును.

సిమెంటును సాధారణ ప్రజలకు జారీచేయుటకు ఈ క్రింది తెలిపిన విధానము అమలు జరుపబడుచున్నదని పబ్లిక్ విధానమును ప్రజలందరు అనుసరించవలసి ప్రార్థన.

ఎ) వ్యక్తులు లేక సంస్థలు తమ అవసరములు 10 టన్నులకు మించియుండిన తమ అవసరములకొరకై నిర్ణీత ఫారములో మా హెచ్చార్లోని మా ఫ్యాక్టరీ ఆఫీసులో రిజిస్టరు చేయించుకొనగోరుచున్నారు. సదరు ఫారములు అభ్యర్థనపై అభించగలవు. దరఖాస్తులను దాఖలుచేయునపుడు వారి అవసరములను మేము పంపివేయుటకుగాను పూర్తి వివరములను అందులో తెలియజేయవలెను.

బి) 10 టన్నులకంటె తక్కువ సిమెంటు అవసరమైనవారు స్థానికమైన మా స్టాకిస్టులవద్ద నిర్ణీత ఫారములో రిజిస్టరు చేయించుకొనవలెను. సదరు ఫారములు అభ్యర్థనపై స్టాకిస్టులవద్ద అభించగలవు.

సి) పేరా (ఎ)లో తెలిపిన సిమెంటు వినియోగదార్లకు టన్ను ఒకటికి రు. 171—12 వంతున అదనముగా స్థానికపన్నులతో విక్రయించబడును. స్టాకిస్టుల స్థానంలో స్టాకిస్టుల డిపోవద్ద ఏర్పాటుచేయబడు ధరల పట్టీలో తెలియజేసిన ధరల ప్రకారము చిల్లరగా విక్రయింపబడును.

పై తెలిపిన ధరలు కాలానుగుణముగా మారుచుండును. అట్టి మార్పులను స్థానికమైన పత్రికలద్వారా ప్రజలకు తెలుపబడును.

సిమెంటును పొందుటలో ఎట్టి ఇబ్బందులు వస్తున్నను లేక స్టాకిస్టులచే విధింపబడు ధరల విషయములో ఎట్టి సందేహములున్నను మా హెచ్చార్లోని మా కార్యాలయంతో సంప్రదించవలసిందిగా ప్రజలకు మనవిచేయుచూ ప్రజల పూర్తి సహకారము అభిలషించుచున్నాము.

మా మార్కెటింగ్ జోనులు:

1. ఆంధ్రప్రదేశ్: 1. కృష్ణా, 2. గుంటూరు (పశ్చిమంగా వినుకొండవరకు), 3. నెల్లూరు (గూడూరువరకు), 4. తూర్పుగోదావరి, 5. పశ్చిమగోదావరి, 6. విశాఖపట్నం, 7. శ్రీకాకుళం, 8. వరంగల్, 9. ఖమ్మం, 10. నిజామాబాద్ మరియు హైదరాబాద్—సికింద్రాబాద్ జంటనగరములు.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరములలోను మరియు పై జిల్లాలలోని అన్ని ముఖ్యకేంద్రములలోనూ మా స్టాకిస్టులు గలరు.

2. బ్రిస్పాచ్చేటు: రైల్వేస్టేషనులు చేర్చబడినవి
1. ఇచ్ఛాపురం — కటక్
2. పార్వతీపురం — ఖైరాగోడ

ఒకే ఒక విమ్‌గ్రన్ మీ దినచర్యకు శక్తిని కూరుస్తుంది

ప్రతి ఒక్క విమ్‌గ్రన్ టాబ్లెట్ పదకొండు అత్యవసరమైన విటమిన్లను మరియు ఎనిమిది ఖనిజములను కలిగియుంటూ మీరు సరైన స్థితిలో ఆరోగ్యవంతముగా ఉండడానికి తోడ్పడుతుంది.

రోజుకొక విమ్‌గ్రన్ వాడే అలవాటు మీ యింట్లోపాటికి ఆరోగ్యకరమైనది! టాబ్లెట్ ఒకటింటికి 13 పైసలు మాత్రమే ఖర్చు అవుతుంది! మీ కుటుంబపు ఆరోగ్యానికి మీరు పెట్టే యీ ఖర్చు ఎంతో తక్కువ!



గంటల పంచాంగం

శ్రీవిశ్వావసునామసం. పౌషమాసము ఉత్తరాయణ బుధవారం

1966 సం. జనవరి 5 బుధవారం బుధ॥ త్రయోదశి. సా. 4—48; రోహిణి: వ. 10—10; వర్జ్యం: వ. 3—10 మొదలు 4—47 వరకు.

1966 సం. జనవరి 6 గురువారం గురు॥ చతుర్దశి: వ. 2—0 మృగశిర: వ. 8—15; అర్ద్రా: తె. 5—50 వర్జ్యం: వ. 3—48 మొదలు 5—14 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మదిలినకును దా
వొరులకు నవి పేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామసం. పౌషమాసము॥ ఉత్తరాయణ బుధవారం

టి. టి. కె. వివరణ

—:o:—

కేంద్ర ఆర్థిక మంత్రి పదవికి తాము ఎందుకు రాజీనామా ఇచ్చింది ఇప్పుడు శ్రీ కృష్ణ మాచారి వివరించారు. ప్రధాన మంత్రి అంతకుముందే కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో ఈ విషయాన్ని గురించి వివరించి వున్నారు. ఇప్పుడు ఈ వ్యవహారంలో ప్రధాన మంత్రి, శ్రీ కృష్ణమాచారిగార్ల మధ్య నడిచిన ఉత్తరప్రత్యుత్తరాలు కూడా ప్రకటితం అయినాయి.

వీటి అన్నింటిని బట్టి తేలుస్తున్న విషయం ఇది: శ్రీ కృష్ణ మాచారి మీద పార్లమెంటు సభ్యులు కొందరు కొన్ని ఆరోపణలతో రాష్ట్రపతికి ఒక మెమోరాండం సమర్పించారు. అందులో వారు ఆర్థిక మంత్రిగా శ్రీ కృష్ణమాచారి చేసిన కొన్ని కొన్ని పనులను గురించి విచారణ జరిపించాలని కోరారు.

ఈ మహాజరును గురించి పార్లమెంటులో ఒక ప్రకటన చెయ్యవలసిందని శ్రీ కృష్ణ మాచారి ప్రధానమంత్రిని కోరారు. ప్రధాన మంత్రి ఆ ప్రకటన చెయ్యలేదు. భారత ప్రధాన న్యాయమూర్తికి ఆ కాగితాలు పంపి గోప్యంగా వారి అభిప్రాయాన్ని తెలుసుకోదలచుకున్నట్లు ఆయన శ్రీ కృష్ణ మాచారికి తెలియజేశారు. అంతే గాక ఈ వ్యవహారంలో ప్రజలకు, పార్లమెంటుకు నమ్మకం కలిగేట్లు వ్యవహరించాలంటే మధ్యస్థుల ద్వారా పరిశీలన చేయించి వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకోడం మంచిదని, తాను ఈ వ్యవహారంలో నికరమైన నిర్ణయానికి రావడానికి కూడా ఈ రకమైన ప్రాథమిక పరిశీలనతోడ్పడుతుందని, ప్రధాన మంత్రి శ్రీ కృష్ణమాచారికి ప్రకటించారు. ఆయితే ఇదివరకు ఎప్పుడూ లేని పద్ధతిగా శ్రీ కృష్ణమాచారికి తోచలేదు. ప్రధానమంత్రికి తనయందు నిజంగా ఉండవలసినంత విశ్వాసమూ, నమ్మకం ఉంటే ఈ వ్యవహారంలో మధ్యస్థుని ప్రమేయం అనవసరం అన్న అభిప్రాయానికికూడా శ్రీ కృష్ణమాచారి వచ్చారు. ప్రధానమంత్రి అనుసరించదలచుకున్న పద్ధతి ఉచితమైంది కాదని, తన్నే కూడా ఆయన అభిప్రాయపడ్డారు. తమ పదవికి రాజీనామా ఇచ్చారు. శ్రీ కృష్ణమాచారి రాజీనామా కథ క్లుప్తముగా ఇది.

ఇక్కడి ఆయనమీద వచ్చిన ఆరోపణలు మొదలైన వాటిని గురించిన వివరణ అనవసరం. ప్రధానమంత్రి ఈ విషయంలో అయోమయంలోపడినట్లు స్పష్టమైనదా కాదా అన్నదే ప్రశ్న. పూర్వం ఇటువంటి అరోపణలు వచ్చినప్పుడు నెహ్రూగారు వాటిని పరిశీలించడం, ఏదో చెప్పడం జరుగుతూ వచ్చింది కాని రాను రాను, అయన కాలంలోనే ఆ పద్ధతి సరైనది కాదని తేలిపోయింది. ప్రధానమంత్రి తన మంత్రులను, తన పార్టీ వారిని పరీక్షిస్తున్నారన్న ఆరోపణలు అందువల్ల బయలు దేరుతూ వచ్చాయి అందుచేతనే శ్రీ నెహ్రూ ఆ కాలంలో శ్రీ కె. డి. మాలవ్యా విషయంలో, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ విషయంలో మధ్యస్థుల పరిశీలనకు, మధ్యస్థుల అభిప్రాయాన్ని సేకరణకు పూనుకోవలసి వచ్చింది ఇప్పుడు శ్రీ కృష్ణమాచారి వ్యవహారములో ప్రధాన మంత్రి కూడా అటువంటి ఎత్తు వెయ్యడానికి తలపెట్టారు ఇక్కడి ఆయన వారి, వీరి అభిప్రాయాలను కాకుండా భారత ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయాన్నే తీసుకుంటానన్నారు; తీసుకుని తమ నిర్ణయం ఏమిటో చెబుతానన్నారు. ఇది ఎల్లా చెడ్డ పద్ధతి అవుతుందో తేలియకుండా ఉంది

విధానాల విషయంలో అభిప్రాయభేదాలు వచ్చి ఉంటే వాటిని ఏదో విధంగా తేల్చుకోవచ్చు. తేలని ఎడంలో రాజీనామా చెయ్యవచ్చు పూర్వం శ్రీ దేశ్‌ముఖ్ రాజీనామా ఈ కోవకు చెందినదే కాని ఇక్కడి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. అందులో ఏ ఒక్కటీ నిజం కాకపోవచ్చు కాని పార్లమెంటు సభ్యులు తమ మెమోరాండంలో ఈ ఆరోపణలు గురించి విచారించేందుకు ఒక కమిషనును నియమించవలసి కోరారు అటువంటి సందర్భంలో ప్రధాన మంత్రికి ఏరకమైన మధ్యస్థ పరిశీలన లేకుండా ఒక నిర్ణయానికి రావడం కష్టం అనిపించడం సహజం. శ్రీ కృష్ణమాచారి అభిప్రాయం ఇందుకు విరుద్ధంగా ఈ వ్యవహారాన్ని ప్రధాన మంత్రి తేల్చవచ్చునని ఆయన వాదం. ఇక్కడి ఒకానొక విషయంలో ఒకానొక మంత్రిపై ఆరోపణలు వచ్చినప్పుడు ప్రధానమంత్రే వాటి విషయాన్ని పరిశీలనం చెయ్యడం అభిప్రాయం చెప్పడం, తిరుగా అన్నదే సమస్య మంత్రులలో ఒకరు ప్రధానమంత్రి మరి ఒకరు ఇంకో మంత్రి అయినంతమాత్రం చేత ప్రధాన మంత్రి అయిన వారికి పెద్ద విశిష్టత ఏమీ లేదు. మంత్రులు అంతా సమాన హోదా కలవారే సమష్టి బాధ్యత అన్న పద్ధతి అర్థం ఇదే మరి ఈ ఆరోపణలు వైయక్తికమైనవైనప్పుడు ఆ ఆరోపణలు చేసినవారు—వారు పార్లమెంటు సభ్యులు—విచారణ జరిపించాలని కోరినప్పుడు ప్రధాని ఏమి చేయవలసి వుంటుంది? తను చేయవలసి కున్నది ప్రధాని సష్టంగా చెప్పారు అది నచ్చక కృష్ణమాచారి రాజీనామా చేశారు

రోతే రాజీనామా కారణాలను వివరిస్తున్న సందర్భంలో శ్రీ కృష్ణమాచారి వ్యాపారస్థులలో ఒకానొక వర్గం తన్ను నిందించడానికి ప్రయత్నం చేసినట్లు, వారి ప్రయత్నానికి తన పదవి బలిఅయిపోయిందన్న భావం కలిగిస్తున్నారు. ప్రధానమంత్రి ఈ విషయంలో అయోమయంలోపడినట్లు స్పష్టమైనదా కాదా అన్నదే ప్రశ్న. పూర్వం ఇటువంటి ఆ

శాసనసభల్లో సభ్యుల అనుచిత ప్రవర్తన

పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి విరుద్ధమని శ్రీ సత్యనారాయణ సిన్హా విమర్శ

బెంగుళూరు, జనవరి 4 :

విధానాల విషయంలోగాని, ప్రభావ సూత్రాల విషయంలోగాని పెద్దగా అభిప్రాయభేదాలు లేకపోయినా సభావతుల నిర్ణయాలు ప్రభుత్వ పక్షపాతంగానో, పాలక పక్షానికి చెందినందున సభాపతి ప్రభుత్వ ప్రభావానికి లొంగారనో, అనుమానంతో, ఆ తీర్పులను ధిక్కరించి పార్లమెంటులోనూ, శాసన సభల్లోనూ సభ్యులు గలభాలను సృష్టించటం మంచిది కాదని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడిక్కడ అన్నారు.

సభావతుల తీర్పులను హుందాగా పరిశీలించి చూస్తే, అవి నిర్దుష్టమైనవని తెలియవస్తుందని ఆయన అన్నారు. ఈ రకమైన గలభాలకు కారణం ఏమిటో, ఈ కారణం తొలగింపుకు మార్గమేమిటో, ఈ విషయంలో ఆసక్తి వున్న పార్లమెంటరేయన్లు, సంతీయులు, మాలించాలని ఆయన చెప్పారు.

ముఖ్య పనేకక్లను అందోళన పరుస్తున్న మరొక సమస్య, సభలలో కోరంతేకపోవటమని శ్రీ సిన్హా చెప్పారు.

పార్లమెంటులోనూ, శాసన సభలలోనూ సభ్యులు అతి తక్కువగా హాజరు కావటం, భారతీయుల ప్రత్యేకత కాకపోయినప్పటికీ, 509 మంది సభ్యులుగల సభకు 52 మంది హాజరు కావటం కూడా జరక్కపోవటం మంచిది కాదన్నారు.

రాజ్యాంగంలోని విబంధనలలో ప్రస్తుతం వున్న కటినత్వాన్ని తగ్గించవలసిన అవసరం వున్నదని శ్రీ సిన్హా చెప్పారు. కోరం గురించి భారత రాజ్యాంగంలోనే పేర్కొనబడిందని, అవసరమైనంత మంది సభ్యులు హాజరైతే తప్ప వోటు వోటు ద్వారాగాని, తదితర రకాల వోటింగ్ ద్వారాగాని ఎట్టి నిర్ణయమూ గైకొనరాదని నిర్ణయించటం క్లేమకరం కావచ్చునని ఆయన అన్నారు.

సభ్యులచే జరపబడుతున్న వాకౌట్లు, సభల బహిష్కరణలను గురించి ప్రస్తావిస్తూ అలాంటి పనులు పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతులకే వ్యతిరేకమని శ్రీ సిన్హా చెప్పారు. అలాంటి పద్ధతులవల్ల తమ నియోజక వర్గాలలోని లక్షలాది ప్రజలు తమకిచ్చిన బాధ్యతలను విస్మరించి, వారి విశ్వాసానికి భంగకరంగా సభ్యులు ప్రవర్తించినట్లు కాగలదన్నారు. సభ్యులమధ్య, ప్రభుత్వ పక్షానికీ, ప్రతిపక్షానికీ మధ్య ఉత్పన్నమయ్యే విబేదాలవల్ల ఆవేశాలు పెచ్చుమీరినా, సభలను బహిష్కరిస్తుంటే, వయోజన వోటింగ్ ద్వారా జరిగిన తమ ఎన్నికకు వ్యాయం చేకూర్చుటం కాజాలదన్నారు.

పార్లమెంటులోనూ, శాసన సభలలోనూ అనుసరించబడుతున్న పద్ధతుల మూలంగా అభ్యంతరాలను తెల్పే హక్కును దుర్వినియోగ పర్చటం సంభవిస్తున్నదని శ్రీ సిన్హా అన్నారు. సభలో గందరగోళం కలిగించటానికీ, కార్యకలాపాలను విఘ్నపరచి, అస్వస్థత స్థితిని సృష్టించటానికీ ఈ హక్కు వినియోగించబడుతున్నదన్నారు.

భారత్‌పై పాక్ చైనాల దురాక్రమణను ప్రస్తావిస్తూ, పాకిస్తాన్ దండయాత్ర చైనా సహకారంతో, పెకింగ్ వ్యూహ రచనతో జరిగిందని శ్రీ సిన్హా అన్నారు. మత దురాహంకారంవల్ల పుట్టిన పాకిస్తాన్ ఆ లక్ష్యాత సేవా, త్యాగాల చరిత్రలేని వ్యక్తుల చేతుల్లో పడ్డదనీ, ఆ వ్యక్తులు బ్రిటన్ ప్రాపకంతో రాజకీయ నాయకులైనారనీ, ఆయన చెప్పారు. తమ ప్రజలకు స్వయం నిర్ణయాధికార హక్కు తిరస్కరించి, కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారంకావాలని ప్రపంచమూలాలపై పాక్ నాయకులు యుద్ధానికి తలపడ్డారన్నారు.

రావల్పిండిలోని జనతా పాలక పక్షం, ఒక వలస తత్వ శక్తిగా రూపొంది, తమకు విభిన్నమైన భాష, సంస్కృతి, జాతులకు చెందిన తూర్పు బెంగాల్ ప్రజలను పాలిస్తున్నదని శ్రీ సిన్హా అన్నారు. పశ్చిమ పాకిస్తాన్‌లోని తమ గూళ్లలో తూలికలను అపరుచుకొనటానికి తూర్పు పాకిస్తాన్ ఆదాయాలను, ఆ ప్రభుత్వం కొల్లగొట్టిందన్నారు. అదే విధంగా, ఫక్తూనిస్తాన్, బలూచిస్తాన్‌లలోని శౌర్యవంతులైన ప్రజల వ్యక్తిత్వాన్ని, సంస్కృతిని, భాషను, స్వేచ్ఛను పాక్ ప్రభుత్వం నాశం చేసివేసిందన్నారు. ఈ ప్రాంతాలు, పాక్ ఇనప పదఘట్టనలో నలిగిపోతూ, స్వయం నిర్ణయాధి కారంకోసం పోరాడుతున్నవన్నారు.

అఖిలభారత పనేక్ మహాసభ అయిదవ మహావేశానికి అధ్యక్షత వహిస్తూ, శ్రీ సిన్హా పై విషయాలు చెప్పారు.

మూడు రోజులపాటు జరిగే ఈ మహావేశాన్ని ప్రారంభిస్తూ, శాసన సభలోని ప్రభుత్వ పనేక్‌లు, ఇతర పనేక్‌లు సభ కార్యక్రమాలు సమర్థంగా పనిచేయడానికి బాధ్యత వహించాలని, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప చెప్పారు.

సభల్లో గందరగోళ పరిస్థితులు ఏర్పడినందువల్ల, అధ్యక్ష స్థానంలో వున్నవారు సభలను వాయిదా వేయవలసి వచ్చిందనీ, అలాంటి పరిస్థితులు ఏర్పడకపోవని ముందుగానే వూహించి, వాటిని నిరోధించేందుకు పనేక్‌లు చర్యలు గైకొనాలనీ ఆయన చెప్పారు.

—:o:—

నిరశనదీక్ష

కౌలాలంపూర్, జనవరి 4 : తమిళభాషాధ్యాపకులు లక్షదీవుల శిక్షణాశిక్షకులు అభిలషించిన కోరికలు, యిప్పటు తమిళ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ప్రభుత్వ కార్యాలయాలముందు నిరాహారదీక్ష ప్రారంభించారు.

జర్నలిస్టులకు గృహ నిర్మాణవసతులు

మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

విజయవాడ, జనవరి 4—జర్నలిస్టులకు పారిశ్రామిక వివాదాల చట్టం వర్తిస్తుందని కాబట్టి ఆ చట్టం వల్ల కార్మికులకు కలిగే ప్రయోజనాన్ని పత్రికా ప్రతినిధులకు కూడ వర్తిస్తాయని, ఆ చట్టం ప్రకారం పత్రికా ప్రతినిధులు సహకార సంఘంగా ఏర్పడి గృహ నిర్మాణ పథకం రూపొందిస్తే, ప్రభుత్వం యజమానులు పూనుకొని చేసేదానికన్న ఎక్కువ ఆర్థిక సౌకర్యం కలుగచేస్తుందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యశుక్రవారం పత్రికా విలేకరులతో చెప్పారు. ఈ ఉదయం జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పత్రికా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన పై విషయాన్ని తెలియచేశారు.

పత్రికా ప్రతినిధులకు రెండవ పర్యాయం మధ్యాహ్నపహారం చేయటం సాధ్యంకానందున వేతన నిర్ణాయక సంఘ తుది నివేదికకోసం ఎదురుచూస్తున్నామని త్వరలోనే అది ప్రచురించబడగలదని ఆశిస్తున్నామని ఆయన తెలిపి చేశారు.

—:o:—

ఢిల్లీకి పటోలిచ్ పయనం

మాస్కో, జనవరి 4 :

భారత్—రష్యాల మధ్య ఒక కొత్త పంచవర్ష వాణిజ్య ఒప్పందంపై జరుగుతున్న చర్చలను పూర్తి చేసేందుకుగాను, సోవియట్ విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీపటోలిచేవ్ నిన్న మాస్కోనుంచి న్యూఢిల్లీ బయలుదేరారని, సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

క్రిందటినెలనుంచీ, సోవియట్ ప్రతినిధి వర్గం ఈ చర్చలను జరుపుతున్నదని కూడా టాస్ తెలియజేసింది.

1970 నాటికి ఉభయ దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఉభయ ప్రభుత్వాలూ అంగీకరించినవని టాస్ ప్రకటించింది. క్రిందటి ఏడాది భారత ప్రధాని రష్యా వచ్చినప్పుడు ఈ అంగీకారం కుదిరింది.

దేశసమస్యల పరిష్కారానికి ప్రజల సంపూర్ణ సహకారం

శచీంద్రచౌధురీ ఉద్బోధ

కలకత్తా, జనవరి 4 : భారత దేశం ప్రస్తుతం చాలా క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నదనీ, ప్రజల సంపూర్ణ సహకారం లేనిదే దేశ సమస్యలను పరిష్కరించడం వీలుపడదని, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌధురి నిన్న రాత్రి యిక్కడ అన్నారు.

నిన్న రాత్రి ఢిల్లీనుంచి విమానంలో యిక్కడకు వచ్చిన శ్రీ చౌధురి దమ్‌దమ్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, విదేశీ దురాక్రమణవల్ల, ఆహార పరిస్థితివల్ల దేశ సమస్యలు మరింత క్లిష్టమైనవని చెప్పారు. దేశ శ్రేయస్సుకోసం ప్రజలు ఐక్యంగా నిలవాలన్నారు.

భారత ఆర్థికమంత్రి అయినందుకు మీరెలా భావిస్తున్నారని అడగ్గా, 'ఆర్థిక మంత్రి పదవి స్వీకరించినందువల్ల నేనేదో ఘోరం చెందినట్లు భావించటంలేదు' అన్నారాయన.

శ్రీ చౌధురీకి, పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. ముఖర్జీ, కలకత్తా మేయర్ పాలక సంఘం ఉపమేయర్ శ్రీ ఎం. ఎల్. సంగరాలీ, పెక్కుమంది మిత్రులు, బంధువులు, హృదయపూర్వకంగా స్వాగతమిచ్చారు.

కేంద్ర ఆర్థికమంత్రిగా నియమితులైన తర్వాత శ్రీ చౌధురీ కలకత్తాకు రావడం ఇదే ప్రథమం.

ఎ. వి. విశ్వనాథశాస్త్రి కాలధర్మం

ఆంధ్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి

మద్రాసు, జనవరి 4 : ఆంధ్ర, మద్రాసు హైకోర్టుల న్యాయమూర్తిగా పనిచేసిన శ్రీ ఎ. వి. విశ్వనాథశాస్త్రి నేటి ఉదయం కాలధర్మం చెందారు. ఆయన సుప్రీం కోర్టు సీనియర్ అడ్వొకేట్‌గా కూడా పనిచేశారు. ఆయన వయసు 74 సంవత్సరాలు.

శ్రీ శాస్త్రి ఆచాయపు పన్ను విచారణ సంఘం సభ్యులుగా, ఆ తర్వాత సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. కంపెనీల నమోదు సంఘానికి ఆయన అధ్యక్షులు. డాల్మియా, జైన్ సంస్థల పని తీరుతెన్నులపై నివేదిక సమర్పణలో ఆయన శ్రీ పి. కె. దత్తరీతో సహకరించారు.

రష్యన్ కాలనీలో స్త్రీ శవం

విజయవాడ, జనవరి 4 : ఈ ఉదయం యిక్కడ పాపమాన్‌పేటనుండి ఏలూరు రోడ్డుకుపోయే దోవలోవున్న రష్యన్‌కాలనీపై రిక్షాబిడ్డిక్రింద ఒక స్త్రీశవం కనిపించింది. పోర్టుపడుకొని యీతకొడుతున్నట్లుగా పైకి తేలుతూవుంది.

నిన్నంతా లాకులపైన ఎక్కడో వుండని, నిన్నరాత్రికి యిక్కడికి కొట్టుకొనివచ్చిందని చెపుతున్నారు.

గవర్నర్‌గా చంద్రారెడ్డి

మద్రాసు, జనవరి4 : మద్రాసు తాత్కాలిక గవర్నర్‌గా మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి నిన్న సాయంత్రం ప్రమాణస్వీకారం చేశారు.

హనోయ్‌ని కమ్యూనిస్టు మహాసభకు రప్పించే యత్నం

షేపి. హనోయ్ యాత్ర ప్రాముఖ్యంపై పాశ్చాత్య పరిశీలకుల వ్యాఖ్య

లండన్, జనవరి 4: వియత్నాంలో శాంతికి సంబంధించి ప్రస్తుతం వ్యక్తమవుతున్న ఆసక్తి యావత్తూ, సోవియట్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ షెలిపిన్‌కు హనోయ్‌లో ఎలాంటి ఆదరణ లభించగలదన్న విషయంపే కేంద్రీకృత మవుతున్నది.

1965 డిసెంబరు 26 వ తేదిన సోవియట్ యూనియన్, ఉత్తరవియత్నాంల మధ్య కుదిరిన కొత్త ఒప్పందాన్ని పురస్కరించుకొని, ఇతోధికంగా ఆర్థిక సహాయాన్ని చేసే అంశాన్ని గురించి చర్చలు జరుగవచ్చునని భావిస్తున్నారు, కాని అమెరికా చేస్తున్న శాంతి సాధన కృషి దృష్ట్యాను, రష్యాతో చైనాకు గల సిద్ధాంత సంబంధమైన వివాదం దృష్ట్యాను, సోవియట్‌కమ్యూనిస్టుపార్టీఅధ్యక్షవర్గసంప్రదాయం హనోయ్ యాత్రకు ప్రాముఖ్యం ఏర్పడుతోంది.

శ్రీ షెలిపిన్ యాత్రకు పరిరెండు పరిణామాలు కల్గి కట్టిపడ్తున్నాయి. పీపుల్స్ డైలీ పత్రికద్వారా చైనా చేస్తున్న విస్తృత ప్రచారం ఇందులో మొదటిది. వియత్నాం విషయ వాదులు పోరాటాన్ని కొనసాగించాలని పెకింగ్ ప్రభుత్వం ఆ పత్రిక ద్వారా నిజప్తి చేసింది. సోవియట్ అమెరికా సహకారం అనే కక్ష్యలోపికి యుద్ధాన్ని ప్రవేశపెట్టరాదని అది హెచ్చరించింది.

అల్బేనియా పత్రిక "జెరి—ఇ—పాప్యులిట్" ప్రకటించిన వార్త మరొక పరిణామం. వియత్నాంకు చెందిన కార్యాచరణ కొరియాలు కూడా ఈ పథకు హాజరయ్యేటట్లు చేయడానికి రష్యా 'దుష్టతంత్రం' చేస్తున్నదని కూడా ఆరోపించబడింది. ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్, తదితర వాయకులు ఈ పథకు హాజరు కాగల రన్న విషయాన్ని ధృవపరచుకొనడంకోసమే శ్రీ షెలిపిన్ హనోయ్ వెడుతున్నారని భావిస్తున్నారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమావేశం ఈ ఏడాది ఆరంభంలో జరుగగలదని వియత్నాం సమస్య ప్రధాన చర్చనీయాంశం కాగలదని బెర్లిన్‌మీదుగా తూర్పు బెర్లిన్ నుంచి ఇదే సమయంలో వార్తలు వస్తున్నాయి. ఉత్తర వియత్నాం అధికంగా రష్యా సహాయంమీద ఆధారపడి వున్నందువల్ల ఈ పథకు అది హాజరు కాకుండా వుండలేదనికూడా వార్తలు తెలుపుతున్నాయి.

హనోయ్‌లోనే చైనా అనుకూల, రష్యాను కూల వర్గాలు ఉన్నాయి.

పూర్తిగా సోవియట్ పక్షాన చేరాలని కొందరు హనోయ్ నాయకులు అంటున్నట్లుగా తెలుస్తోంది.

వియత్నాంలో పోరాటానికి వ్యక్తి చెప్పించటానికి రష్యాకు ఎంత అవకాశం వున్నారో పుంజుకు వేయటానికి ఇంకా సమయం రాకపోయి వుట్టికి, మాస్కోలో సమావేశమైన పెక్కు పక్షాలకు శ్రీ షెలిపిన్ హనోయ్‌లో జరిపే చర్చలవల్ల సమాధానం లభించగలదని ఊహిస్తున్నారు. ఇటీవల పుంజుగా ఉత్తర వియత్నాం యుద్ధ కృషిని మరింతగా సమర్థించడంకోసం రష్యా ప్రత్యేకమవుతోందన్న వార్తలను టపుల్య వార్తాసంస్థలు వింటున్నారు. (వాషింగ్)

శ్రీ కృష్ణమాచారి స్థానే కేంద్ర ఆర్థిక మంత్రిగా నియమింపబడిన శ్రీ శచీంద్ర చౌధురి ఆదివారంనాడు రాష్ట్రపతి భవనంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారం చేయించారు.

ధరలు - కరువు బత్తెం

(1 వ పేజీ తరువాయి)

శేషన్ అభిప్రాయం. పీరి విషయం ఒక చట్టం చేయ సంకల్పించా మన్నారు. ఈ తరగతి వీళ్లైతే పూర్తిగా తొలగించటం, లేదా సాధ్యం కాకపోతే కొంతక్రమం చేయటం యీ చట్టం ప్రయోజనం అన్నారు. ఈ తరగతికి చెందిన కార్మికులు దేశంలో 30 లక్షలమంది వున్నారని, నాల్గవ ప్రణాళికలో వీరిసంఖ్య రెట్టింపు, మూడురెట్లకుకూడా పెరగవచ్చు అన్నారు. నాల్గవ ప్రణాళికలో విషయులైన పథకాల నిర్మాణాలకు 9000 కోట్ల రూపాయలు టోటా యించటం జరిగిం దన్నారు. ఈ పథకనిర్మాణాలలో నిమగ్నులయ్యే కంట్రాక్టు కార్మికుల సంఖ్య ఎంతో పెరగగల దన్నారు.

బీడీ సిగార్ల పరిశ్రమలో నిమగ్నులైన కార్మికుల ప్రయోజనంకోసం రాజ్యసభలో అప్పుడే ఒక బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్మికులు దేశంలో మున్పెన్నడూ లేనంతగా వుండబట్టి అన్నారు. పీరివంటి శ్రమగూర్చి ప్రస్తావించి, అందులో పీరిలాంటి తయారుచేసేవారు, పరిశోధన చేసేవారు, ప్రచారంచేసేవారు వున్నారని యీ మూడు రకాలకు చెందిన కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలన్నారు.

దేశంలో 400 పబ్లిక్ కంపెనీలు వున్నాయని, అందులో సుమారు ఒక లక్షమంది కార్మికులు ఎంతో అపాయకరమైన పరిస్థితులలో జీవనం గడుపుతున్నారన్నారు. వీరి పరిస్థితులు పరిశీలించేందుకు ఒక కమిటీ నియమించబడుతుం దన్నారు.

రైల్వేలో పనిచేస్తున్న 12 లక్షలమంది కార్మికులలో సుమారు 7 లక్షల పోర్టర్లు వున్నారని, వీరికి ఒక సంఘం అంటూ లేదన్నారు. వీరిపరిస్థితులుకూడ ఒక కమిటీచే పరిశీలింపబడవలసివున్న దన్నారు.

పూర్తిపని, పాక్షికపనిచేసే కార్మికులవిషయం కూడ పరిశీలించాలి అన్నారు. వ్యవసాయ కూలీలది పెద్ద సమస్య అన్నారు. దేశంలో వివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తూ, అనేక సంఘాలలోవున్న కార్మికుల మొత్తంసంఖ్య కోటి కంటే వుండదు. కాని వ్యవసాయ కూలీల సంఖ్య అంచనా వేయటం కష్టం అన్నారు. కనీసం అయిదారుకోట్లయినా వుంటారన్నారు. వీరికి సంఘాలు లేవన్నారు. కనీస వేతనాల చట్టంవున్నా కొన్ని కొన్ని రాష్ట్రాలు రాష్ట్రమంతటా ప్రవేశపెట్టనా కొన్ని రాష్ట్రాలు రాష్ట్రంలోని కొన్నిప్రాంతాలకే అమలుజరుపుతున్నవన్నారు. కనీసం ఒక రూపాయి అయినా వీరికి రోజుమజూరీ వుండాలి అన్నారు.

తాము ఢిల్లీలో జరిపిన వ్యవసాయ కూలీల గోష్ఠి విషయంకూడ శ్రీ సంజీవయ్య ప్రస్తావించారు. వ్యవసాయ, కార్మిక మొదలగు మంత్రిత్వ శాఖలతో ఒక సమన్వయ కమిటీ ఏర్పాటయిందని, నిరుద్యోగం, తక్కువ ఉద్యోగము వేరు వేరు పద్ధతులు, పరిశ్రమలు మొదలగు అనేక సూచనలు చేయబడ్డాయన్నారు. ఈ కమిటీ రిపోర్టులు వివిధ రాష్ట్రప్రభుత్వాలకు పంపబడ్డాయన్నారు.

కార్మికుల విద్యాపథకాల విషయం గురించి కూడ ప్రస్తావించి శ్రీ సంజీవయ్య నాల్గవ ప్రణాళికతో యీ పథకానికి మొత్తం 131 కోట్ల రూపాయలు కేటాయించటం జరిగిందన్నారు.

దేశంలోని కార్మికుల అభ్యున్నతికి గణనీయమైన పాత్ర, బహుళంగాని, ఏర్పాటు అవుతూనే ఆలోచనలో వున్నదనీ, యీ అత్యంత పరిస్థితిలో కార్మికులు ఎంతో ఉత్సాహంతో ప్రసక్తులతో ఉత్పత్తి రంగం ప్రదేశాలలో పెంచుతూ దేశరక్షణ బాధ్యతలు జయప్రదంగా నిర్వహించారని కూడా మంత్రి సంజీవయ్య అన్నారు.

సమ్మెలు, ప్రదర్శనలు తగ్గుముఖంపట్టాయని, అవి చేశభక్తిని కార్మికులు ప్రదర్శించారన్నారు.

భారత జాతీయ కార్మిక సమాఖ్యలో అత్యంతపరిస్థితి అయినమూలంగా కలిగే పరిణామాలు చర్చించబడ్డాయని, లండన్‌లో కార్మిక ఆర్థిక, వాణిజ్య, సంక్షేమ, పరిశ్రమల శాఖలతోకూడిన ఒక అంతర్మంత్రిత్వశాఖ కమిటీ ఏర్పాటయిందని దానికి వివిధ శాఖల కార్యదర్శులు సభ్యులని, కార్మికశాఖ మంత్రి అధ్యక్షులని వివరించారు. ఈ కమిటీ ప్రత్యేక సమావేశం డిసెంబరు 28 వ తారీఖున జరిగి ఉన్నాయి. భవిష్యత్‌లో కార్మికులకు ఉద్యోగభద్రత, సమీపదర్శనలలోని కారణంగా కాని, విద్యుత్తుకు సరఫరా లగ్గిపోవటము మూలంగాగాని, పరిశ్రమ మూసివేయటం మొదలగు విషయాలను చర్చించా రన్నారు. వీరి సిఫార్సులను మళ్లీ ఆర్థిక సమాఖ్యం పరిశీలించవలసి వుందన్నారు. ఈ సమాఖ్యం మంత్రులలో కూడిన సమాఖ్యం. ప్రధాని మంత్రి అధ్యక్షతనుపిస్తారు" అని వివరించారు.

కార్మికుల పరిస్థితి

మెరుగుదల చర్యలు

సీతానగరం సభలో

శ్రీ సంజీవయ్య వివరణ

విజయవాడ, జనవరి 4 : దేశక్షేమాభివృద్ధిలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్న కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యివాళ మధ్యాహ్నం సీతానగరంలోని పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్ మూవర్‌వైఫరీ సిబ్బంది, కార్మికుల సభలో హెచ్చరించారు.

ఈనాడు దేశంలో ప్రజానీకం సుఖ సౌఖ్యాలు, సౌకర్యాలు పెంచి, స్వాతంత్ర్య రక్షణ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగించడంలో కార్మికులు ప్రధానపాత్ర వహించాలని శ్రీ సంజీవయ్య అన్నారు. చేశ భవిష్యత్తు స్వాతంత్ర్య పరిరక్షణ, స్థిరత్వంపై ఆధారపడి వుందని ఆయనఅన్నారు. కాయకష్టంతో పనిచేసే వ్యవసాయ కార్మికుడు, కర్మాగారాలలో పనిచేసే శ్రమజీవులు రక్తాన్ని చెమటగా పిండి ధాన్యం పండిస్తున్న కర్షకులపై నేడు దేశభవిష్యత్తు ఆధారపడి వుందని కార్మికమంత్రి చెప్పారన్నారు.

రక్షణోత్పత్తి కర్మాగారాలలో పనిచేసే కార్మికుడు మన జవాన్లకు తుపాకులు తయారు చేసి అందిస్తున్నాడు. ఆహారధాన్యాలు వ్యవసాయ కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారు. రాత్రి పగలు, వర్షం, ఎండ చేదని లక్ష్యంపెట్టకుండా పనిచేస్తున్న వ్యవసాయ కార్మికుడు దేవలం అన్నదాత. సైనికావసరాలు కార్మికులు సమకూరుస్తున్నారు. సాంకేతిక నైపుణ్యం, చాకచక్యంగల బృందంగా ప్రతికర్మాగారంలోనివారు పనిచేస్తే దేశాన్ని లక్షించలు కోగలము.

"మేదలు, మిడ్డెలు,బరాజాలు మొదలైనవి కార్మికుడు నిర్మిస్తున్నారు. ఇళ్లకులు పొట్టం పొయుతున్నారు. వీటన్నిటికీ ప్రధాన కారకుడై కాయకష్టం చేసేవ్యక్తి పని విలువను ప్రాధాన్యం యివ్వాలి. ఆ కార్మికుని కష్టంవల్ల కొంతమందికి లాభం చేకూరుతోంది. పని దైవ సమానం. శ్రమను పూజించాలి. 'క్వస్టిలో నాస్తి దుర్భిక్షమ్' అన్న పెద్దల వాక్యం అనుసరణీయం.

అంతకుముందు కార్మికనాయకుడు శ్రీ మేడూరి జగన్నాథరావు మంత్రికి సమర్పించిన విజ్ఞాపనపత్రంలో, ఇంజనీరింగ్ వేతన నిర్ణాయక సంఘం పరిధిలోకి రాష్ట్రప్రభుత్వం క్రింద పనిచేస్తున్న వర్క్‌షాపు కార్మికులను కూడా చేర్చవలసి, ప్రావిడెంట్‌ఫండ్‌నుంచి జీవిత భీమా కట్టుకునే సౌకర్యం కలుగజేయాలని అభ్యర్థించారు.

మూవర్‌వైఫరీ సిబ్బంది లక్షణానికి ఇచ్చిన సమాధానాన్ని శ్రీ రంగనాయకులు, మంత్రికి సమర్పించారు. సభలో పలువురు కార్మికులు పనిగా లక్షణానికి వివరాలు ఇచ్చారు.

కార్మికశాఖ శ్రీ జి. వాసుదేవరావు ఎంతో సమర్థవంతంగా చేశారు.

బోనస్‌చట్టం విషయంలో పెద్ద పెద్ద హైకోర్టులలో దావాలు దాఖలు చేయబడినవి, ఈ విషయంలో త్వరలో సుప్రీంకోర్టు సమక్షంగా వుందేమి చెప్పాలనని శ్రీ సంజీవయ్య అన్నారు. బోనస్‌చట్టం అమలుజేయడంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న పద్ధతులు పాటించకపోతేగా మరికొన్ని రాష్ట్రాల కార్మికమంత్రులతో చర్చిస్తామని శ్రీ సంజీవయ్య చెప్పారు.

డాక్టర్ సుధీన్ ఘోష్ కాలధర్మం

లండన్, జనవరి 4 : లండన్‌లో చదువు చేసిన ప్రముఖ భారతీయ చదువుడ డాక్టర్ సుధీన్‌ఘోష్ లండన్‌లో గత గురువారం నాడు అస్తమించారని, నిన్న యిక్కడ ప్రకటించబడింది. ఆయన వయస్సు 66 సంవత్సరాలు.

పశ్చిమబెంగాల్‌లోని బర్ద్వాన్‌లో జన్మించిన శ్రీ ఘోష్ లండ్రి, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బిపిన్ బిహారీఘోష్.

కలకత్తా, లండన్, స్ట్రాస్‌బర్గ్ విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసం చేసిన లండన్ శ్రీ ఘోష్ జెనీవాలోని తన రాయబారితోనే అధికారులుగా నియమితులైనారు.

1940 లో ఆయన ఇంగ్లాండులో స్థిరపడ్డారు. ఆయన కొన్ని రేడియో ప్రసంగాలు చేశారు. కొంతకాలం 'హిందూ' పత్రిక విలేకరిగా పనిచేశారు. గత 16, 17 సంవత్సరాలుగా ఆయన లండన్‌లోని సాయంత్రం విద్యాసంస్థలలో లెక్చరర్‌గా పనిచేశారు.

ప్రముఖులైన ఆయన స్నేహితులతో ఆత్మకథ, కల్పనమిళితమైన 'రోసెట్టి—బర్న్ మాన విమర్శ' అన్నగ్రంథం కూడా ఉంది. 'భారతదేశపు జాతీయ, అర్థిక సాధన' అన్నది ఆయన చివరిసారిగా ప్రచురించిన పుస్తకం.

రక్షణ సాంగ్రులు

కేంద్రమంత్రి రఘురామయ్య సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 4: "ఆర్థికపరిస్థితులో ఏదేశ మంటి ఏదో ఆయుధ సామగ్రి సరఫరా స్తంభించడంచేత దేశంలోనే వాతావరణం ఉత్పత్తి చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి స్థానికంగా రక్షణ సామగ్రి, పరికరాల ఉత్పత్తి జరుపవలసి ఉంది. పరిశ్రమల నిర్మాణంలో ప్రభుత్వం ఈ విషయమున శీఘ్రమైనంత త్వరలో స్వయం పోషకత్వాన్ని సాధించటానికి యత్నం చేస్తుంది." అని కేంద్రప్రభుత్వం పరిధిలో, పారిశ్రామిక వృద్ధిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈ నేల ఉదయం బీగంపేట విమానాశ్రయంలో "ఆంధ్రపత్రిక" ప్రతినిధితో మాట్లాడుతూ అన్నారు.

శాస్త్రి అయూబ్ చర్చలు ప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

నగరాలలో చేసిన ప్రకటనలవల్ల, ప్రస్తావనల తరం. ఆదేశంలో రెండు దేశాల భద్రతాదళాలను నుపిలి వారు దాటివెళ్లలేదు. ఏది ఏమైనా తాష్కెంట్‌లో వాతావరణం ఆశావాహకంగావుంది. మనం వేసంవల్ల, కొంతమంచి జరుగుతుంది" అని కూడా వ్రాస్తా వుంది.

ప్రధాని శాస్త్రిజీ, అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు ప్రధాని కోసిగిన్ స్వాగతం చెప్పినట్లు పాటోలను సోవియట్ పత్రికలన్నీ నేడు ప్రచురించాయి.

సోవియట్ అధికార వార్తాసంస్థ 'టాస్' ఈ క్రింద విధంగా వ్యాఖ్యానించింది :

"ఇద్దరి తలలకూడిన రాజకీయజ్ఞత భారత్, పాకిస్తాన్ నాయకులను తాష్కెంట్‌లో సమావేశపరచింది. 18 సంవత్సరాలుగా రెండు దేశాలను వేరుచేస్తున్న వివాదాన్ని అంతాలను పరిష్కరించుకోవడం అంటే తేలికగా పనికాదు. భారత్, పాకిస్తాన్ ప్రజలు తమ రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పటిష్టం చేసుకోవడానికి, మైత్రిని పెంపొందించుకోవడానికి పనిచేయడం కోసం పరస్పరాలు వారిమధ్య విభేదాలను నాటాయి. అవి దురదృష్టవశాత్తు కొన్ని దుష్ఫలితాలను తరతీశాయి. పరస్పర దుష్ప్రచారాలు ఏమంటే కలహాలను తరతీయడానికి ప్రతి ప్రయత్నం చేశాయి."

ఆలిండియా రిపోర్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్

హైదరాబాదు బ్యూరో/మేల అధ్యక్షుల మధ్య రోజుల్ డిపార్ట్ గవర్నమెంట్ ఆఫ ఇండియాలో స్టాఫ్‌రోజైస్టులకు ఇవ్వబడుతున్న మరియు మంజూరుచేయబడిన ఇళ్ళస్థలాల తొలగింపు మ్యాపులు లోయర్ డివిజన్ గుమాస్తాలుగా పనిచేయుచున్నవారు తమకూ తొలగించబడుతున్నారు. జీవోనెంబర్లు.110—3—131—4—155—ఇ—4—173—6—180. (లోయర్ డివిజన్ గుమాస్తాలు) ప్రస్తుత జీతము పెంచబడినవారు శ్రేణులలో కేవలం అయినవారు రు. 20/— పెంచబడినవి. పదోన్నతులు తగ్గించబడినవి. గత కిత్తలను గుర్తించుట. ఆంధ్రప్రదేశ్‌లోని ఆన్ ఇండియా సర్వీసులలో చేయుచున్నవారు లోయర్ డివిజన్ గుమాస్తాలు నియమించబడుతున్నారు. లక్ష్యాలు : (i) ఎస్. డి. సి. స్కేల్ చేతో (స్టడీ స్కెచ్చిన్.) (ii) మెట్రిక్యులేషన్ తక్కువగా అర్హత. (3) టైప్‌రైటింగ్ మరియు షార్ట్‌హ్యాండ్‌లో ప్రావీణ్యత నిమిషానికి 80 పదాలు 40 నిమిషాల పేపరు. (ii) ఎస్. డి. సి. లు : మెట్రిక్యులేషన్ తక్కువగా అర్హ

శిల్పాచార్య టి. వి. ఎస్. శర్మ

బందరు జాతీయ కళాశాలలో సన్మానం

(స్వకీయ విలేఖరి)

బందరు, జనవరి 1 : 'పూర్వం మనదేశం స్వరాజ్యం సంపాదించుకునేందుకు, అప్పుడు దేశంలో ప్రధానంగా జరగాల్సినవాటిలో మొదటిది జాతీయ విద్యాభివృద్ధి, రెండు స్వదేశీ వస్త్రధారణ" అని ఆ నాడు కాంగ్రెసు చేసిన తీర్మానాలనుసరించే బందరులో ఆంధ్ర జాతీయ కళాశాల నిర్మించి, ఉద్యోగులైనవారి నిర్బంధంవల్ల, భారతదేశ మొత్తములో మనము జాతీయ కళాశాలల్లోనూ, ప్రథమస్థానం సంపాదించుకున్నది. ఈ కళాశాలలో విద్యనార్జించి వారిలో పెక్కుమంది రాష్ట్రంలోను, దేశంలోను వివిధ రంగాలలో ఉన్నత పదవులలో ఉన్నారు. ఆనాడు ఈ కళాశాలలో చిత్రకళ నభ్యసించి, చిత్రలేఖనంలో యావద్భారత దేశంలో ఎనలేని ఖ్యాతి సంపాదించుకొనిన, తన శిల్పకళతో నున్నతశాల చిత్రించిన్నారు అంతర్జాతీయ స్థాయి ప్రదర్శన ఉత్సవాల న్యాయ నిర్ణేతలకు ఆశ్చర్యం కలిగించి, ప్రత్యేక బహుమతినందుకుని అంతర్జాతీయ ఖ్యాతి నార్జించి మన దేశానికే ప్రతిష్ఠను తేగల్గిన శ్రీటి.వి. ఎస్. శర్మను చేపట్టిన సన్మానంలో ఈ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం చేసుకున్న ప్రముఖమైన నిర్ణయం అని ఆంధ్ర జాతీయ కళాశాలనుండి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు అన్నారు.

ఈ సన్మానోత్సవానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ బ్రహ్మయ్య ఇలా చెప్పారు : "బందరు ఒక లలిత కళలదేవాలయాన్ని రంగాల్లోను ప్రత్యేక స్థానం కలిగి ఉన్నది. మేము రాజకీయ వాదులుకులకంటే, నివిమా కళావాదులే ప్రజలు ప్రథమస్థానం ఇస్తున్నారు. ఒకప్పుడు వాదన రంగంలో ఉన్నవారే రాజకీయ వాయకులైనారు. శ్రీయుతులు కొండా వెంకటప్పయ్య పంతులు, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, టంగుటూరి ప్రకాశం పంతులు మొదలగువారు ఆ విధంగా పనిచేసినవారిలోని వారే.

పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శి శ్రీ కొల్లూరు కోటేశ్వరరావు నివేదిక చదివారు.

ప్రథమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ మొదలి శివకామయ్య స్వాగతం చెప్పారు. కవి పాడుసి శ్రీ పువ్వాడ శేషగిరిరావు పద్యరూపములో ఆశీస్సులు పలికారు. శ్రీ మోటమర్రి దయానిధి వందన సమర్పణ చేశారు.

పూర్వ విద్యార్థి సంఘం తరపున, లలితా కళజ్యోతి పతిం ప్రొక్యూనర్సు శ్రీ శంకరరెడ్డి తరపున శ్రీ బ్రహ్మయ్య సన్మానితులకు మాలాసమర్పణలు, పండిత తాలుపా సమర్పించారు.

ఈ ఉత్సవం జయప్రదంగా జరగాలని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి అక్కినేని నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు, గుమ్మడి వేంకటేశ్వరరావు, తోట వెంకటేశ్వరరావు, పీసపాటి శ్రీరామమూర్తి, జి. కామరాజు, దూళిపాళ, పింగళి నాగేంద్రరావు, శ్రీ ఎం.ఆర్. అప్పారావు (రాష్ట్ర మంత్రి) సందేశాలు పంపారు.

జీర్ణోద్ధారకుని కృషి

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు ఏడాదికి ప్రతిపాదించిన వందరూపాయలు వంతున ఈ కళాశాలలో చిత్రకళల తరగతుల నిర్వహణకు ఇచ్చి సహాయపడినందునే అప్పుడు బెంగాల్ దేశంనుండి చిత్రకళాకారులు వచ్చి ఇక్కడ పనిచేయటం, కళాశాల ఆ విధంగా అభివృద్ధి కావటమేగాక పారిశ్రామిక, చిత్రకళల తరగతులు ప్రథమంగా ఈ కళాశాల నిర్వహించినవని, అప్పుడు చిత్రలేఖనములో శిక్షణపొందిన విద్యార్థి ఈనాటి సన్మానితులైన శ్రీ శర్మను వేడు సన్మానించటం వలన ఆనందం కలుగుతున్నా, ఇది ఇంత ఆలస్యంగా జరుగుతున్నందుకు కొంత బాధగా కూడా ఉన్నది అని ఆంధ్రజాతీయ విద్యా పరిషత్ కార్యదర్శి శ్రీ ఎన్.టి.జి. వరదాచార్యులు చెప్పారు.

శ్రీయుతులు ఇంటూరి వెంకటేశ్వరరావు (మనిమా పత్రిక సంపాదకులు), భావరాజు నరసింహారావు (తెనేటి అధిపతి) రాజీరావు (ఆంధ్రదూత)గార్లుకూడా ప్రసంగించారు.

శ్రీ పద్మశ్రీ చిత్తూరు వి. నాగయ్య ప్రసంగిస్తూ శ్రీ శర్మకు చేస్తున్న సన్మానం, ఆంధ్ర జాతీయ కళాశాలకే సన్మానం. ఇది ఎంతైనా గర్వించదగ్గ విషయం. ఏ చిత్రకారుడైనా తాను చిత్రం రచించినప్పటికంటే, తనచిత్ర, మును ప్రజలు గుర్తించినప్పుడేఎక్కువ ఆనందం పొందగలుగుతాడు. ఈనాడు శర్మముఖంలో ఆ చిహ్నాలు ప్రస్ఫుటంగా ఆనవిస్తున్నాయి. సన్మానంపొందుతున్నశర్మ పలనచిత్రకారంగంలో శిల్పకళాబ్రహ్మ—అతనికి నాజోహారులు. తన కళాశాలలో రాబోవు విద్యాసంవత్సరంలో పెట్టబోవు, శిల్పచిత్రకళల్లో ప్రథమస్థానం వచ్చినవారికి శ్రీ శర్మ పేరున రు. 30 లు ప్రతి సంవత్సరం ఇస్తానని శ్రీ నాగయ్య వాగ్దానం చేశారు.

శ్రీ రాంజీరావు, సైన్సులో ఫిజిక్సులో ప్రథమస్థానం వచ్చేవారికి ఏడాదికి రు. 10 వంతున పంపుతానని, తాము ఇంతకుముందు కూడా పేథమేటిక్స్‌లో ఈ విధంగానే సంవత్సరానికి రు. 20 వంతున ఇచ్చేందుకు పంపుతున్నానని సభలో చెప్పారు.

సన్మానితులు కృతజ్ఞత తెలుపుకూ, తాము నెల్లూరులో జన్మించామని, చేర సైన్సు లేకుండా రైలుప్రయాణంచేసి విజయనగరం చేరి పంగీతం కొంతవాలం నేర్చుకుని, అరిరుచించక అక్కడనుండి రాజమండ్రి బందరు వచ్చి ఈ కళాశాలలో చిత్రకళ నభ్యసించటం జరిగించుని, ప్రథమంగా గాంధీజీ బందరు

ప్రధాన పార్టీ మంత్రులతో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్.డి. పాటిల్ గడచిన డిసెంబరు 31 న ఢిల్లీ పాలం విమానాశ్రయంలో దిగినప్పుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతున్నప్పటి పోటో.

వచ్చినప్పుడు 'గాంధీజీ—మేకపిల్ల' కలిసియున్న చిత్రం తయారుచేయగా శ్రీ మహాదేవదేశాయ్ దానిని చేలంచేసి ఆ సామ్మ తనకు ఇచ్చారని, అప్పటి నా జీవితంలో అదే ప్రథమ సంపాదనని, ఆ సొమ్ము మా మాతృమూర్తికి ఎల్లూరుకు పంపుకున్నానని, ఆ పిమ్మట కొన్ని అవస్థలు పడి చివరకు చలనచిత్రరంగంలో స్థిరపడిపోయానని చెప్పారు.

ఆంధ్రజాతీయ కళాశాల సంస్కృత్యుత్సవాల సందర్భాలలో మూడవ రోజు కార్యక్రమాల్లో ఈ ఉత్సవం జరిగింది.

అనంతరము అతిథుల గౌరవార్థం విందు చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

ఆంధ్ర జాతీయ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం పూర్తి అయినాయి.

గురువారం ఉదయం సుప్రభాతపూజ అనంతరం, కళాశాల పాలకవర్గ కార్యదర్శి శ్రీ ఎన్.టి.జి.వరదాచార్యులు ప్రారంభోత్సవం జరిపారు. 'భారతీయ సంస్కృతి—సాహిత్యము' గురించి శ్రీ కె. కృష్ణమూర్తి ప్రసంగించారు.

సామంత్రం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు అధ్యక్షత వహించగా, విజయవాడ లయోలా కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్‌గార్లపా—'స్వాతంత్ర్యము — బిర్వచనం' పైన, శాసనసభ్యులు శ్రీదాసిలాలగోపాలకృష్ణ య్య 'ఆంధ్ర సంస్కృతి—అభ్యుదయము' గురించి ఉపన్యసించారు.

శుక్రవారం, జిల్లా గ్రంథాలయం అధ్యక్షులు శ్రీ కపిపాల సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. శ్రీ పి.ఎస్. రావు ప్రసంగించారు.

ఆదివారం : ప్రణాళికా దినోత్సవం—శ్రీ శీలంసెట్టి శ్రీధరరావాయుడు అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు వెంకట పురుషోత్తం మొదలి శివకామయ్య ప్రసంగించారు.

ప్రతిరోజూ వైజ్ఞానిక కార్యక్రమాలు జరిగాయి.

కె. సి. కెనాల్ క్రింద రెండవపంటకు నీరు

రైతు ప్రతినిధుల రాయబారము

కర్నూలు, జనవరి 3 : 'కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ తాలూకా నుండి రైతు ప్రతినిధులు దాదాపు రెండు వేలమంది ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉప్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర నీటిపారుదలమంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగార్లు, రేపు ద్రోణాచలం రామస్వ పంచర్లంలో కె. సి. కెనాల్‌క్రింద రెండవ పంటకు నీరు యివ్వాలని కోరడానికి రాయబారం వెళ్లుచున్నట్లు రుద్రవరం పంచాయితీ సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ జి. తిమ్మారెడ్డి తెల్పారు.

శ్రీ తిమ్మారెడ్డి యింకా ఇలా అన్నారు : గత మాసంలో కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమక్షంలో హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రెండవపంటకు నీరు యిస్తామని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి.పి. తిమ్మారెడ్డి, శాసనసభ్యుడు శ్రీ సిద్ధియరాజు యింకా తదితరులంతోకూడిన రాయబారవర్గానికి తెలియజేశారు. దానివలన ఆళ్లగడ్డ తాలూకాలోని రైతులు 'పరివారు' చేశారు. అయితే తిరిగి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పశ్చాత్తి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వాన వెళ్లి రాయబారవర్గానికి కేవలం నీటిపారుదల మెట్టభూములకే నీరు ఇస్తామని తెల్పారు. ఈ విషయం ప్రారంభంనుండి నీటిపారుదల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి తెల్పుతూనే వున్నారు. దీనివల్ల ఆళ్లగడ్డ తాలూకాలోని రైతులు చాల ఆందోళన చెందుచున్నారు.

"కృష్ణాజిల్లాలోని డెల్టా ప్రాంతంలో అదనంగా దాదాపు 25 వేల ఎకరాలకు నీరు సరఫరా చేసినప్పుడు, నెల్లూరుజిల్లాలోని చెరువులకు నీరు వదలినప్పుడు ఆళ్లగడ్డ తాలూకాలోని కె. సి. కెనాల్‌క్రింద రెండవ పంటకు కెనాల్‌లో నీరు ఎందుకు చాలదం లేవో రైతులకు అర్థం కావడంలేదు. దీని వల్ల రాయలసీమ రైతుల తరపున వాదించేందుకు మంత్రివర్గంలో రాయలసీమ ప్రతినిధుల కొరత కనిపిస్తున్నది."

"అంతేకాదు, ఆళ్లగడ్డ తాలూకాలో కె. సి. కెనాల్‌క్రింద రెండవపంటకు నీరు వదులుతారనే ఆశతో "లేపీ" ధాన్యసేకరణ కూడా బాగుగా జరిగేది. ప్రస్తుతం నెల్లూరు, గుంటూరు నుంచి వచ్చిన రైతులు కేవలం వరిపంటనే పండించారు. మిగతా పంటలు పండించలేదు. రైతులు ఎరువులకు, కూలీలకు మిగతా విషయాలకు కూడా వరితోనే తమ అవసరం తీర్చుకోవాలి. రెండవ వరిపంటకు నీరు యివ్వకపోతే ఇతర జిల్లాలనుండి వచ్చిన రైతులు చాలనష్టపడవలసివస్తుంది. (స్వ.వి.)

నమ్మకమైన ఆయుర్వేద
సిద్ధ, యునాని మందులకు
ఇండియన్ మెడికల్ ప్రొప్రైటరీస్
కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్
అడయార్ మద్రాసు.20 స్థాపితం 1944



FDS. IM 496 TA

• నెం. 19, వైశ్యహాస్టల్ బిల్డింగ్స్, కాచిగూడా, స్టేషన్ రోడ్, హైదరాబాద్—27. • 20/320, పెద్దిశాట్లవారి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2 యందుగల మా ఆఫీసులకు యందును, • ప్రముఖ కెమిస్టులు, డ్రగ్గిస్టులందరి వద్దను లభించును.

గొట్టపుబావుల త్రవ్వకానికి రైతులకు నాల్గవవంతు విరాళం

కేంద్ర వ్యవసాయ శాఖాధికారి వెల్లడి

(స్వకీయ విలేకరి) ఏలూరు, జనవరి 4 :

ఆంధ్రప్రదేశ్‌లో అధికాహారోత్పత్తి నిమిత్తం గొట్టపు బావుల త్రవ్వకానికి రైతులకయ్యే మొత్తం ఖర్చులో నాల్గవవంతు విరాళంగా యివ్వబడుతుందనీ, ఇందునిమిత్తం రూ 23 కోట్లు మంజూరు అయిందనీ కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖల సంయుక్త కార్యదర్శి శ్రీ ఐ జె. నాయుడు ఇక్కడి పేర్కొన్నారు.

శ్రీ ఐ. జె. నాయుడు పశ్చిమగోదావరి జిల్లాలో సాంద్రవ్యవసాయ పథకంక్రింద కొనసాగింపబడుతున్న 'ముంగారీదాన్యా'పంటను పరిశీలించడానికి యిక్కడకు వచ్చారు. వారితో వ్యవసాయశాఖ రాజధాని డిప్యూటీ డైరెక్టరు శ్రీ పి. హనుమంతరావు, సాంద్రవ్యవసాయ పథక నిర్వహణాధికారి శ్రీ జి. వి. రత్నంగార్కు, భీమడోలు సమితిలోని గుండుగొలను మొదలైన గ్రామాలుచూచి, సమితి అధికారులతో చర్చలు జరిపారు.

అనంతరం శ్రీ నాయుడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, పశ్చిమగోదావరిలో ఈ సంవత్సరం 32,500 ఎకరాలలో ముంగారీ దాన్యాపంట సాగుచేయబడుతోందనీ, ఈ విస్తీర్ణంలో ఒక కోటి ఇరువది లక్షల విలువ చేసే 16,025 టన్నుల దిగుబడి ఉత్పత్తి కాగలదనీ తెలిపారు. ఈ విస్తీర్ణమంతటిలోనూ నారుమళ్ళు పోయటం పూర్తియైనదనీ, ఈనెల 10 వ తేదీకి వరినాట్లు కూడా పూర్తికాగలవనీ అన్నారు. ఈ విస్తీర్ణమునకు అవసరమైన మొత్తం ఎరువులు అమ్మకమునకు విడుదల చేయటం కూడా జరిగింది. ఇదికాక, భారత విత్తనముల సరఫరా సంస్థవారు రు.50,000 విలువచేసే 50,000 కె.జి.ల త్రివుంగ్ నేటివ్—1 విత్తనాన్ని (నూందులతో పరిశుద్ధం చేయబడినవి) కూడా ఈ జిల్లాలో రైతులకు యిచ్చారు. ఈ క్రొత్త విత్తనాన్ని సాగుచేసేందుకు రైతులు చాలా ఉత్సాహంతో ముందుకు వచ్చారు.

ఎరువుల సరఫరా విషయంలో, విదేశీ మారకం కొరతవలన దేశంలోనే ఎరువులకొరత ఏర్పడిందనీ ఐనా, సాంద్ర వ్యవసాయపథకం అమలు జరుగుచున్న ప్రాంతాలకు ఈ విషయంలో ప్రథమావకాశం యివ్వబడుతోందనీ అన్నారు. ఇప్పటికే పశ్చిమగోదావరికి 6 వేల టన్నుల అమ్మోనియంఫాస్ఫేటు యివ్వబడింది. మరో 2 వారాలలో 24,200 టన్నులు అందజేయబడతాయి.

—:o:—

విశ్వహిందూపరిషత్ సమావేశం

గుంటూరు, డిసెంబరు30— హిందూదేశ సమైక్యతకూ హిందూ ధర్మం ప్రాతిపదిక అని దేశ బాధ్యతల నిర్వహించాల్సినవారు ప్రధానంగా హిందువులే అని ఇక్కడ జరిగిన విశ్వ హిందూ పరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి శ్రీ మన్నవ గిరిధరరావు ఉద్ఘాటించారు. జనవరి 22, 23 తేదీలలో ప్రయాగలో జరుగు హిందూ విశ్వ విద్యా పరిషత్ మహాసభలలో హిందూజాతి విరాట్ స్వరూపాన్ని సందర్శించగలరు అని విశదీకరించారు.

శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ సభలో శ్రీయుతులు దేశిరాజు వెంకటరావు, డాక్టర్ పత్రి హరినిటల్‌రావు, ప్రసంగించారు. ఆ మహాసభకు గుంటూరు నుండి వెళ్ళుటకు 40 మంది ప్రతినిధులు తమ సంసిద్ధతను ప్రకటించారు. గుంటూరు నగర కన్వీనరు శ్రీ ఎనమా పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

బందరులో కేంద్ర మంత్రుల కార్యక్రమం

బందరు, జనవరి 4—కేంద్ర మంత్రులు శ్రీ సంజీవయ్య, శ్రీ రఘురామయ్యగార్లు 5 వ తేదీ ఉదయం 7—00 గంటలకు విజయవాడలో బయలుదేరి 9—30 గంటలకు బందరు (ట్రావెలర్స్) బంగళాకు చేరుకుంటారు. దీనితో కనుమూరు, కురుమద్దాలి, ఉయ్యూరు, పామర్రు, జగ్గయ్యపేట, నిడుమోలు గూడూరులలో సన్మానాలు జరుగుతాయి. బందరులో ఉదయం 9—30 కు రేవును సందర్శిస్తారు. 10—30 గంటలకు నాణ్యత మండలిలో సమావేశం జరుగుతుంది. 11 గంటలకు సర్వజనికి టాకీస్‌లో జరిగే కృష్ణా జిల్లా భాషతో సమావేశ సమావేశం ప్రణాళిక గోష్ఠికి ప్రారంభోత్సవం జరుగుతుంది. 11—30 గంటలకు మొదటిసారి తరగతుల సమావేశం 12 గంటలకు ఎ. జె. కె. హైస్కూలులో ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం, 2—30 గంటలకు అధికారులు, అధికారులతో సమావేశం 3—45 గంటలకు లోయరీ క్లబ్బులో ప్రసంగం. 4—30 గంటలకు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం 5—30 గంటలకు ఉపన్యాసం 7—00 గంటలకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల బహిరంగ సభ 9—30 గంటలకు సెయింట్ పీటర్స్ పాఠశాల సందర్శనం, 10 గంటలకు సాంస్కృతిక ప్రదర్శనం.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 4 : కె. జయప్రకాశ్‌రావు అండ్ సంపెనీ ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. పసుపు	100—136
5. కందులు	75—85
6. ఎర్రకందులు (చిన్నవి)	73—76
7. పెసలు	88—92
8. మినుములు	78—84
9. లంకలు	
10. శనగలు	124—127
11. ఉలవలు	62—65
12. బెల్లము	40—56
13. మిర్చి	140—205
14. చింతపండు	175—270
15. ఉల్లిగడ్డ	18—24
16. గోధుమలు	150—160
17. ఎర్ర గోధుమలు	115—120
18. మక్కా గోధుమలు	
19. కుసుమలు	103—106
20. నువ్వులు	160—200
21. ఇతాతి పలుకు చిన్నది	132—134
22. ఇలాతిపలుకు పెద్దది	175—176
23. ఆముదాలు	108—114
24. ప్రత్తి గింజలు	66—68
25. మంచినూనె	
26. పెద్ద కందిపప్పు	106—110
27. చిన్న కంది పప్పు	95—97
28. మినపప్పు	95—104
29. పెసరపప్పు	115—119
30. శనగపప్పు	
31. సీరిశనగపప్పు	98—100
32. లంకపప్పు	
33. ధనియాలు	190—210
34. ఇలాతికాయ	110—115

వెండి మార్కెట్

హైదరాబాద్, జనవరి 4 : సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, పోస్ట్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 320—00
2. వెండి 10 గ్రాములు	రు. 3—30

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జనవరి 4 :

వెండి కిలోగ్రాం	రు. 327—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు. 3—30

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలోగ్రాములు రెడీ రు. 330—00

వేరుశనగకాయలు

బోల్డు	80 కిలోగ్రాములు
సువీరియర్ కొబ్బరి పటాణి	రు. 126—00

ఆముదం

100 కిలో గ్రాములు

తిరుపత్తూరు	రు. 275—00

కొబ్బరినూనె

క్వీలన్ ఎం. ఎస్	రు. 91—50
ఆలెప్పీ	రు. 90—75
రాజా	రు. 90—75

వేరుశెనగపిండి

72 కిలోల బస్తా రు. 38—75



* * క్రీడారంగం * *

క్రికెట్ :

మెల్‌బోర్న్ టెస్టు డ్రా

ఆస్ట్రేలియా ఆటగాడు పీటర్ బర్జ్ సెంచరీ

మెల్‌బోర్న్, జనవరి 4 ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెట్ టెస్టు సోమవారం డ్రాతో ముగిసింది

బ్రిస్బేన్‌లో జరిగిన మొదటి టెస్టు కూడా డ్రా అయింది.

మెల్‌బోర్న్ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 358 పరుగులను, ఇంగ్లండ్ జట్టు 558 పరుగులను చేశాయి.

ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో పీటర్ బర్జ్ సెంచరీ కొట్టాడు. అతడు మొత్తం 109 పరుగులుచేసి ఔట్‌కాలేదు, అలిడి తర్వాత డబ్ల్యూ.టి. 79 పరుగులుతీసి ఔట్ కాలేదు.

రంజీ ట్రోఫీ క్రికెట్‌లో మద్రాసు-హైదరాబాద్ డ్రా

మద్రాసు, జనవరి 4—మద్రాసు, హైదరాబాద్ జట్ల మధ్య ఇక్కడ జరిగిన రక్షణ నిధులకు రంజీట్రోఫీ క్రికెట్ పోటీ నిన్న డ్రా అయింది.

విజయాన్ని సాధించడంకోసం హైదరాబాద్ జట్టు శతధా ప్రయత్నించింది. కాని లాభంలేక పోయింది.

మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యత సంపాదించిన హైదరాబాదీలు అలుదు వికెట్లు అధిగమించాయి. మద్రాసులు మూడు వికెట్లు పడ్డాయి.

తుది స్కోరు వివరాలు హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్—306, రెండవ ఇన్నింగ్స్ మూడు వికెట్లకు 19 పరుగులు (డిక్లేర్) మద్రాసు మొదటి ఇన్నింగ్స్—133, రెండవ ఇన్నింగ్స్—మినిమి వికెట్లకు 74 పరుగులు.

అంతర్విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలు

బెంగుళూరు, జనవరి 3—దక్షిణమండలం అంతర్విశ్వ విద్యాలయం క్రికెట్ పోటీలో మొదటి మెచ్చు ఫైనల్స్‌లో ఉస్మానియా జట్టు నిన్న మద్రాసు జట్టును ఇన్నింగ్స్ 216 పరుగుల తేడాతో వోడించింది. మరొకసెమీ ఫైనల్స్ పోటీలో బెంగుళూరు జట్టు సింహళం జట్టుపై మొదటి ఇన్నింగ్స్ స్కోరు ఆధిక్యతతో గెలిచింది.

స్కోరు వివరాలు ఉస్మానియా—567 మద్రాసు—147—204.

బెంగుళూరు—687సింహళం—350—321

పాఠశాలల క్రికెట్ డ్రా

కలకత్తా, జనవరి 4—భారతీయ పాఠశాలల జట్టుకు, లండన్ పాఠశాలల జట్టుకు ఇక్కడ జరుగుతున్న నాల్గవ క్రికెట్ టెస్టు నిన్న డ్రా అయింది. వర్షంవల్ల ఆటను నిలిపివేసిన ఫలితంగా ఈ డ్రా సంభవించింది.

మంత్రుల పర్యటన కార్యక్రమాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 3—పబ్లిక్‌వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాధాపులు జనవరి 10 వ తేదీన ఇక్కడనుంచి చిచ్‌కొండకు (నడ్చూర్ తాలూకా) బయలుదేరి వెడతారు. అక్కడ ప్రభుత్వ ఆస్పత్రి భవనానకు శంకుస్థాపన జరిపి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. విశ్రాంతి భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిపి, నడ్చూరు బహిరంగ సభలో మాట్లాడి జనవరి 11 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

* * *

సహకార శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి జనవరి 5 వ తేదీన ఇక్కడనుంచి జగ్గయ్యపేట వెళ్లి, అక్కడనుంచి విజయవాడ వెడతారు. మన్నాడు గన్నవరం, మాచవీడు, మిర్యాలపేట, తిరువూరు దర్శించి, రాజధానికి తిరిగి వస్తారు.

* * *

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎ. జలరపు రెడ్డి, కేంద్ర ప్రభుత్వ ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డితోపాటు జనవరి 7 వ తేదీనుంచి చిత్తూరు జిల్లాలో పర్యటిస్తారు. జనవరి 11 వ తేదీన ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

—:o:—

సబ్బవరం సమితి విరాళం

సబ్బవరం, జనవరి 4 : విశాఖపట్నంజిల్లా సబ్బవరంసమితివారు జేరిలక్షణధికి రూ. 7,800—లు నగదు విరాళముగా యిచ్చారు. 282 గ్రాముల బంగారుబాంబ్లను కొన్నారు. సమితి సిబ్బంది 140 గ్రాముల బంగారు బాంబ్లను కొన్నారు. సమితి సిబ్బంది, ఉపాధ్యాయులు ఒకరోజు వేతనమును జాతీయరక్షణ నిధికి విరాళముగా యిచ్చారు.

Printed and Published for Nageswara Rao Estates Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor S. Sambhu Prasad Phone: Vijayawada 2667. 2660

కలకాలం వుండే గాథలు... 9 — కంస వధ



తన తండ్రియైన ఉగ్రసేనుని చెరసాలలో బంధించి మధుర నేలుచున్న కంసుని అనతి మేరకు, ఆ రాజ్యంలోని పట్టణములో ఒకటైన అక్రూరుడు కృష్ణ బలరాములను తన రథంలో ఎక్కించుకొని మధురకు తీసికొని వెళ్లాడు.

కంసుని భృత్యుడైన కాళి రాక్షసుడు అశ్వరూప ధారియై మార్గమధ్యంలో బాలలను అటకాయించగా, కృష్ణుడు అతి ధైర్య సాహసాలతో ఆ రాక్షసుని ఎదుర్కొని, గుర్రం నోటిలో చేయిపెట్టి వంచివేశాడు.

మధురలో కంసుని అబ్బపై ఇద్దరు మల్లులు కృష్ణ బలరాములను వధించడానికి రాగా, వారిద్దరూ ఆ మల్లు అను వధించారు.

ఈలోగా బాలకులను త్రొక్కి చంపివేయడానికిని యోగించబడిన ఏనుగు "కువలయపీడ" వారిద్దరిపై పడగా కృష్ణుడు దాని దంతమును విరిచి, ఆవిరిగిన దంతముతో దాన్ని చంపివేశాడు.

కోపోద్రిక్తుడైన కృష్ణుడు అక్కడినుంచి సరాసరి రాజ సభా మందిరానికి వెళ్లి, సింహాసనాసీనుడై వున్న కంసుని, సింహాసనంనుంచి పడద్రోసి వధించాడు.

వసుదేవ ఉగ్రసేనుని చెరసాలనుంచి విడిపించి, ఆయనను మధురకు తిరిగి రాజుగావించాడు.

ట్రైర్ సోల్స్ కూడా ప్రపంచమంతటా. రోడ్లమీద ఇలాగే చరిత్ర ప్రసిద్ధములైనాయి. ఇండియా అంతటా అవి లభించగలవు

ఫ్లేక్సిబుల్
అండ్ రబ్బర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

GP-27-2-65